WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

AndhraPradesh

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఫిబ్రవరి 9, 2025 | సంపుటి - 21 | సంచిక 144 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## పట్టాలకెక్కనున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు

### కసరత్తు చేస్తున్న భారతీయ రైల్వే శాఖ



న్యూఢిల్లీ : భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతున్నది. ఇప్పటికే పలుమార్గాల్లో సెమీహైస్పీడ్ రైళ్లు పరుగులుపెడుతున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. సుదూర ప్రయాణాల్లో విప్లవాత్మక మార్పులను వందే భారత్ స్లీపర్ రైలు తీసుకువస్తుందని రైల్వేశాఖ పేర్కొంది. రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ తొలి వందే భారత్ స్లీపర్ ముంబయి–అహ్మదాబాద్ మార్గంలో 540 కిలోమీటర్ల దూరం ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించింది. 16 కోచ్‌లతో రైలు పరుగులు తీసింది. త్వరలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది.




## కమలం ఖాతాలోకి

2లో..

# హస్తినాపురి

- ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం
- ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు
- జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి
- పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
- చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి
- ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాజకీయ ఒత్తిడితో కేసులు బనాయించి ఆప్ నేతలను వేధిస్తోందని ఆప్ పెద్ద ఎత్తున ప్రచారం చేసి సానుభూతి పొందే ప్రయత్నం చేసినా ఆశించిన మేరకు వర్కవుట్ కాలేదు. మూడు సార్లు సీఎంగా బాధ్యతలు నిర్వహించిన కేజ్రీవాల్ కు ప్రజాదరణ ఉన్నా పార్టీలో ఇతర నేతలు ఆ స్థాయిలో లేకపోవడం కూడా ఆప్‌కు నష్టం చేకూర్చింది. చివరకు కేజ్రీవాల్ కూడా ఓడిపోయే పరిస్థితికొచ్చింది. ఇండియా' గ్రూపులో ఆప్, కాంగ్రెస్ పార్టీలు భాగస్వాములైనప్పటికీ, అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడంతో ఆప్ కు నష్టం కలిగింది. ఆప్ కు వెనుదన్నుగా నిలుస్తున్న ముస్లిం, దళిత ఓట్లను కాంగ్రెస్ చీల్చడంతో ఆప్ ఓటమి ఖాయమైంది.

పాతికేళ్లకు పైగా ఢిల్లీ గద్దెకు దూరంగా ఉన్న బీజేపీ ఎన్నికల్లో పోల్ మేనేజ్మెంట్ ను పటిష్టంగా నిర్వహించింది. మైక్రోలెవల్లో ఇంటింటికీ పార్టీ కార్యకర్తలు వెళ్లేలా ప్రణాళికలు రూపొందించి ప్రచారం చేయడంతో బీజేపీకి కలిసి వచ్చింది. లోక్ సభ ఎన్నికలు ముగిసిన వెంటనే అసెంబ్లీ ఎన్నికల లక్ష్యంగా ఢిల్లీ లోని పలు కాలనీల్లో, మురికివాడ ప్రాంతాల్లో పర్యటిస్తూ వేలాదిగా చిన్న చిన్న సమావేశాలను నిర్వహించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలో పెద్దఎత్తున పరివర్తన్ ర్యాలీలు చేపట్టి 'ఆప్ దా నహీ సహేంగే, బదల్ కర్ రహేంగే అంటూ సాగిన ప్రసంగాలు ఓటర్లపై ప్రభావం చూపాయి. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన లిక్కర్ స్కాం, ఆప్ చీఫ్ కేజ్రీవాల్ జైలుకెళ్లడంతో పాటు శీష్ మహల్ అవినీతి అంశాన్ని కూడా బీజేపీ అస్త్రాలుగా చేసుకోవడంతో బీజేపీకి లాభించింది. అలాగే ప్రజాకర్షణ పథకాలతో ఆప్‌కు పేద మధ్య తరగతి వర్గాల్లో ప్రజాదరణ ఉన్నా స్థానిక సమస్యలు ఆ పార్టీకి నష్టం చేకూర్చాయి. ముఖ్యంగా యమునా కలుషితం కావడం, తాగు నీటి కొరత, పాడైన రహదారులు, ప్రజా రవాణాలో పలు సమస్యలతో పాటు ఆప్ సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకత బీజేపీకి ప్లస్ పాయింట్లయ్యాయి. నియోజకవర్గాల వారీగా విఫలమైన ఆప్ ఎమ్మెల్యేలపై 'చార్జీ షీట్లు' విడుదల చేస్తూ బీజేపీ ప్రచారం చేయడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలపై వ్యతిరేకత రెట్టింపయిందన్నది అంచనా.

## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

### బిజెపికి అభినందనలు తెలిపిన కేజ్రీవాల్



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికే పట్టం కట్టారు. ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి రానున్న బిజెపికి ఆయన అభినందనలు తెలిపారు.


### మోడీ రాజకీయాలతో

## చిత్తయిన కేజ్రీవాల్

- సొంత నియోజకవర్గంలోనే ఓటమి చెందేలా వ్యూహాలు
- మోడీని ఎదరించాలని చూసి దెబ్బతిన్న ఆమ్ ఆద్మీ

రాజకీయాల్లో ఎత్తులు పై ఎత్తులు..వ్యూహాలు, ప్రతి వ్యూహాలు సహజం. ఎదుటి పార్టీని బట్టి వ్యూహాలు పన్నాలి. అలా రాజకీయాలను మలుపుతిప్పడంతోనే అధికారం సాధ్యం. బిజెపి ఇప్పుడు ఇదే ఎత్తుగడలతో పనిచేస్తోంది. బిజెపి ఎక్కడా మడికట్టుకుని పాతకాలపు బూజుపట్టిన సిద్ధాంతాలతో లేదు. మోడీ అధికారం చేపట్టాక, రాజకీయాల గతిని మార్చారు. అందుకే ఆప్‌ను దెబ్బ కొట్టేందుకు తిరుగలేని వ్యూహం రచించారు.

4



## మోడీపై నమ్మకంతోనే.. బిజెపి గెలుపు

### ఢిల్లీ ఫలితాలపై చంద్రబాబు వ్యాఖ్య

**అమరావతి, నినాదం:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఉన్న నమ్మకంతోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఢిల్లీ ప్రజలు సరైన సమయంలో సరైన పార్టీని ఎన్నుకున్నారన్నారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం

2



### ఢిల్లీ ఫలితాలు మోడీపై నమ్మకానికి నిదర్శనం : డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

ఢిల్లీ ఫలితాలు ప్రధాని నరేంద్ర మోడీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఏపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మోడీ లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకమని ప్రశంసించారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

### బిజెపికి అభినందనలు తెలిపిన కేజ్రీవాల్

ఆప్ చీఫ్ అరవింద్ కేజీవ్రాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి రానున్న బిజెపికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశమిచ్చారు.

2

### అభివృద్ధి కోసం

## ఓటేశారు

- వారికి సెల్యూట్ చేస్తున్నా
- ప్రధాని మోడీ వెల్లడి

**న్యూఢిల్లీ, నినాదం:**

ఢిల్లీ ఓటర్లు అభివృద్ధి కోరుకుంటున్నారని, అందుకే బిజెపికి పట్టం కట్టారని, ఇక అభివృద్ధి బాధ్యత తమదని ప్రధాని మోడీ అన్నారు. 27 ఏళ్లపాటు కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీపార్టీ పాలన చూసిన ఢిల్లీ ఓటర్లు ఈసారి భాజపా కు అవకాశం ఇచ్చారు.

2

## కువైట్ వేధింపులు తాళలేకపోతున్నా

### రక్షించాలని మంత్రికి వేడుకోలు





### రూపాయి విలువను నిర్ణయించేది

## మార్కెట్ శక్తులే

- ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి
- ఆర్థికమంత్రి నిర్మలతో ఆర్‌బిఐ గవర్నర్ భేటీ

**న్యూఢిల్లీ, నినాదం:**

డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. దేశీయ కరెన్సీ రూపాయి విలువ క్షీణించడంపై సంజయ్ మల్హోత్రా స్పందించారు. రూపాయి విలువ రోజువారీ మార్పులపై ఆర్‌బీఐ పెద్దగా ఆందళన చెందబోదని తెలిపారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే ఆర్‌బీఐ దృష్టి సారిస్తుందని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.

2



## భీమిలి బీచ్‌లో అక్రమంగా నిర్మాణాలు

### హైకోర్టు ఆదేశాలతో జిఎంసి అధికారుల సర్వే

**విశాఖపట్నం, నినాదం:**

సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధంగా భీమిలి బీచ్‌లో నిర్మాణాలు చేపట్టారని హైకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీని విచారణ చేసిన కోర్టు విచారణకు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో భీమిలి బీచ్‌లో జీవీఎంసీ అధికారులు శనివారం సర్వే చేపట్టారు.

## శాసన మండలి ఎన్నిక నుంచి పారిపోయిన వైసీపీ

### ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవీ రెడ్డి



**అమరావతి, నినాదం:**

రాష్ట్రంలో జరుగుతున్న శాసన మండలి ఎన్నికల బరి నుంచి వైసీపీ ఎందుకు తప్పుకుందో సమాధానం చెప్పాలని ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవీ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా గుంటూరు జిల్లా మాచర్ల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం వైసీపీ ఈవీఎంలపై ఆరోపణలు చేసిందని, ఇప్పుడు శాసనసమండలి ఎన్నికలు బ్యాలట్ పేపర్లో జరుగుతాయని, కనుక వైసీపీ తాను చేసిన ఆరోపణలు నిరూపించుకునేందుకు ఇది చక్కటి అవకాశం కదా అని అన్నారు. కానీ, ఇప్పుడు ఎన్నికల బరి నుంచి తప్పుకోవడంతో వారు చేసిన ఆరోపణలు నిరాధారమైనవిగా రుజువైందని చెప్పారు.

2

## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

### పెండింగ్‌లో ఉన్న రూ.408.40 కోట్లు చెల్లించండి

### ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు భట్టి వినతి

తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు.

2




### మహానాడు రోడ్డు పేరును యథాయథంగా

## కొనసాగించాలని నిర్ణయం

ఏపీ ప్రభుత్వం మరో నిర్ణయం

**అమరావతి, నినాదం:**

మహానాడు రోడ్డు పేరును యథాతథంగా ఉంచాలంటూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవినేని అవినాష్ ప్రోద్బలంతో మహానాడు రోడ్డు పేరును దేవినేని రాజశేఖర్ రెడ్డి పేరుగా మార్చారు. మహానాడు పేరు కొనసాగించాలంటూ స్థానికుల నుంచి పెద్దఎత్తులో విజ్ఞప్తులు ప్రభుత్వానికి వచ్చాయి. స్థానికుల విజ్ఞప్తితో పాటు రోడ్డు చరిత్రను వివరిస్తూ మున్సిపల్ కమిషనర్‌కు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించి రికార్డును పరిశీలించి, సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ నివేదించారు. కౌన్సిల్ తీర్మానం వివాదాస్పదంగా ఉండటంతో ఆ తీర్మానాన్ని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# కమలం ఖాతాలోకి హస్తినాపురి

**న్యూఢిల్లీ, నినాదం:**

పోటీ బిజెపి, ఆప్ మధ్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడిరచాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజ్రీవాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజ్రీవాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పని చేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజ్రీవాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు.

**కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు.**

ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగో సారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజ్రీవాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్విందర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.



## శాసన మండలి ఎన్నిక నుంచి పారిపోయిన వైసీపీ

రాష్ట్రాన్ని జగన్ ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం 9 నెలల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని ఆర్థిక సమస్యల దృష్ట్యా ఇచ్చిన హామీలు అమలులో కాస్త ఆలస్యం కావొచ్చు గానీ అమలు చేయబోమని చెప్పడం లేదని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని ఏదో తెలియని గందరగోళంలో ప్రజలు బతికారని, నేడు సగర్వంగా రాష్ట్ర నడిబొడ్డున ఉన్న అమరావతి రాజధాని అని ప్రజలు తలెత్తుకు తిరిగేలా చేశామని చెప్పారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా రెచ్చగొట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని జీవీ రెడ్డి ఆరోపించారు. కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించుకోవాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. సమావేశంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## భీమిలి బీచ్‌లో అక్రమంగా నిర్మాణాలు

సీఆర్‌జడ్, ఆర్‌డీవో, పీసీబీ, మున్సిపల్ అధికారులు సర్వేలో పాల్గొన్నారు. విశాఖ జిల్లా భీమిలి తీర ప్రాంతంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జడ్) పరిధి ఎంతో సర్వే చేయాలని, అక్రమ నిర్మాణాలుంటే కూల్చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంపై వారంలో నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. విశాఖ జిల్లాలో సీఆర్‌జడ్ పరిధిని తేల్చి, అందులో అక్రమ నిర్మాణాలను కూల్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక శాఖ అధికారులు మరొక శాఖపై బాధ్యతను నెట్టుకుంటూ అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఇకనైనా మేల్కొనాలని ఘాటుగా వ్యాఖ్యానించింది. సీఆర్‌జడ్ పరిధిని తేల్చడానికి ఇబ్బందేంటని సూటిగా ప్రశ్నించింది. ఏపీ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఏపీసీజడ్‌ఎంఏ), జీవీఎంసీ కమిషనర్, విశాఖ జిల్లా కలెక్టర్‌తో కమిటీని ఏర్పాటు చేసింది.నిబద్ధత గల అధికారుల బృందంతో సర్వే చేయించాలని కమిటీకి స్పష్టం చేసింది. ప్రస్తుతం సర్వేను భీమిలికి పరిమితం చేస్తున్నామని, తర్వాత భీమిలి నుంచి విశాఖలోని ఆర్‌కే బీచ్ వరకు సర్వే చేయిస్తామని తేల్చి చెప్పింది. నివేదిక ఇవ్వడంలో విఫలమైతే తదుపరి విచారణకు హాజరుకావాలని కమిటీ సభ్యులను ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. భీమిలి బీచ్ వద్ద సముద్రానికి అతి సమీపంలో సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధంగా వైకాపా మాజీ నేత విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి కాంక్రీట్ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని జనసేన కార్పొరేటర్ పీఎల్‌వీఎన్ మూర్తి యాదవ్ గతంలో హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. భీమునిపట్నం (భీమిలి) సీఆర్‌జడ్ జోన్ పరిధిలో శాశ్వత రెస్టోబార్ల ఏర్పాటుతో తాబేళ్ల ఉనికికి ప్రమాదం పొంచి ఉందంటూ గ్రామాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షుడు గంటా నూకరాజు మరో పిల్ వేశారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన హైకోర్టు.. సీఆర్‌జడ్ పరిధి నిర్ణయించి, అక్రమ నిర్మాణాలు ఉంటే కూల్చివేయాలని ఆదేశించింది.

## రూపాయి విలువను నిర్ణయించేది మార్కెట్ శక్తులే

డాలరుతో రూపాయి మారకం విలువ 87.50గా ఉంది. ఆర్‌బీఐ తాజాగా 25 బేసిస్ పాయింట్ల మేర రెపోరేటును సవరించిన నేపథ్యంలో 9 పైసలు మేర బలపడిరది. ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధుల నుంచి రూపాయి పతనంపై ప్రశ్న ఎదురవ్వగా.. ఆర్‌బీఐ గవర్నర్ స్పందించారు. 'రూపాయి విషయంలో ఆర్‌బీఐ వైఖరిలో ఎలాంటి మార్పు లేదు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ మేం చూడబోం. ఎప్పుడైన భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే జోక్యం చేసుకుంటాం. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోం' అని గవర్నర్ పేర్కొన్నారు. రూపాయి విలువ 5 శాతం క్షీణిస్తే దేశీయంగా ద్రవ్యోల్బణం 30–35 బేసిస్ పాయింట్ల మేర ప్రభావం పడుతుందని మల్హోత్రా చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి, వృద్ధి ద్రవ్యోల్బణ అంచనాలను రూపొందించినప్పుడు ప్రస్తుత డాలరు– రూపాయి విలువను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి వల్లే రూపాయి విలువ క్షీణిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు ఇందుకు కారణమవుతున్నాయని చెప్పారు. త్వరలోనే దీనికో పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇది దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడానికి దోహదపడుతుందన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచేందుకు చాలా అస్త్రాలు తమ వద్ద ఉన్నాయని, అవసరం అయినప్పుడు వినియోగిస్తామన్నారు.

## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

**న్యూఢిల్లీ, నినాదం:**

తెలంగాణ రాష్టానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢల్లీ సప్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు.అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండిరగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014–15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.



# ఆప్ నుంచి.. కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి

**ఇది ఢిల్లీ ప్రజలకు ముమ్మాటికీ పండగ రోజే**
**ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్దిలో చూపిస్తాం**
**ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ**
**జీరోతో పోటీపడ్డ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ**
**బిజెపి కార్యాయలంలో విజయోత్సవ సభలో మోడీ**

**న్యూఢిల్లీ, నినాదం:**



ఆప్ నుంచి..కేజీవ్రాల్ నుంచి ఢల్లీ ప్రజలకు విముక్తి లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఢల్లీ ప్రజలకు పండగ రోజని అన్నారు. ఇంతటి విజయం అందించిన ఢల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢల్లీ ప్రజలను ప్రేమను అభివృద్దిలో చూపిస్తామన్నారు. ఢల్లీలో బీజేపీ విజయం సామాన్యమైనది కాదు.. ఢల్లీ వికాస్ , విజన్ కోసం ముందుకెళ్తామన్నారు. ఢల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారు. ఢల్లీ ప్రజల సేవకోసమే బీజేపీ ఉన్నదని అన్నారు. ఢల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ అన్నారు. ఢల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిన విషయం తెలిసిందే. మొత్తం70 కి పైగా అసెంబ్లీ స్థానాలకు బీజేపీ48 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మ్యాజిక్ ఫిగర్ ను దాటి 27 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టబోతుంది. బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సాహ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు అమిత్ షా, నడ్డాలు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఢల్లీ నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..ఆప్ అరాచకాలు.. ఆడంబరాలకు ఇది అంతం అన్నారు.. మూడో సారి లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించాం. మోదీ గ్యారంటీలను ఢల్లీ ప్రజలు నమ్మారు.. షార్ట్ కట్ రాజకీయాలకు షాకిచ్చి ఢల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దిల్లీలో విజయం సామాన్య విజయం కాదు. వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం మాకు ఇచ్చారు. దిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం. మా పార్టీపై నమ్మకం ఉంచిన దిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. దిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను అనేక రెట్లు పెంచి తిరిగిస్తాం. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి దిల్లీకి విముక్తి లభించింది. పదేళ్లపాటు దిల్లీని అహంకారంతో పరిపాలించారని అన్నారు. ఇక నుంచి దిల్లీలో వికాస్, విజన్, విశ్వాస్ నినాదాలతో పరిపాలన. దిల్లీ విజయానికి కష్టపడిన కార్యకర్తలకు అభినందనలు. నిజమైన విజేతలు దిల్లీ ప్రజలే. అడ్డదారుల్లో వచ్చిన వారికి ప్రజలు షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా 3 సార్లు మొత్తం సీట్లు మాకే ఇచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కారుపై ఇక్కడి ప్రజలు నమ్మకం ఉంచారు. హరియాణా, మహారాష్ట్రలో కూడా గొప్ప విజయం సాధించాం అన్నారు. దిల్లీ మామూలు నగరం కాదు.. మినీ భారత్. దిల్లీలో గెలిచామంటే దేశమంతా భాజపాను దీవించినట్లే. దిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ. మెట్రో పనులు ముందుకెళ్లకుండా ఆప్ నేతలు అడ్డుకున్నారు. ఆయుష్మాన్ భారత్ లాభం దిల్లీ ప్రజలకు దక్కకుండా చేశారు. దిల్లీలో అభివృద్ధికి ఎవరు అడ్డు పడుతున్నారో ప్రజలు గ్రహించారు. అన్నీ ఆలోచించే ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకున్నారు. దిల్లీ అభివృద్ధి కోసం పగలు, రాత్రి పనిచేస్తాం. పూర్వాంచల్ ప్రజల ప్రేమ, విశ్వాసం ఎప్పటికీ మరిచిపోలేం. ఎన్డీయే పాలిత రాష్టాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చు. మన పనితీరు చూసే అనేక రాష్ట్రాల్లో మళ్లీ మనకే అధికారం కట్టబెట్టారు. హరియాణాలో సుపరిపాలనకు నాంది పలికాం. మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలా అండగా ఉన్నాం. ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారు. సుపరిపాలన ఫలాలు పేదలు, మధ్యతరగతి ప్రజలకు దక్కాయి. దిల్లీ మెట్రోను మొట్టమొదట మేమే ప్రారంభించాం. అనేక నగరాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నాం. దిల్లీని వాయుకాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పీడిస్తున్నాయి. దిల్లీని సరికొత్త ఆధునిక నగరంగా మారుస్తాం' అని మోదీ హమీ ఇచ్చారు. ఇక కాంగ్రెస్ జీరోతో పోటీ పడిరదని ఎద్దేవా చేశారు. రాహుల్ గతకొంతకాలంగా హిందూగా నటించే ప్రయత్నం చేసి భంగపడ్డారని అన్నారు. దిల్లీలో చరిత్రాత్మక విజయం సాధించాం. ఈ విజయం కోసం కార్యకర్తలు ఎంతో కృషి చేశారని, వారికి కృతజ్ఞతలని అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. మోదీ నేతృత్వంలో పార్టీ వరుస విజయాలు సాధిస్తోంది. దిల్లీ ప్రజలు మా పార్టీపై విశ్వాసం ఉంచారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లోనూ దిల్లీ ప్రజలు మా వెంట ఉన్నారు. 7 లోక్‌సభ సీట్లలోనూ మా పార్టీని గెలిపించారు. పేదలు, బలహీనవర్గాల జీవితాల్లో మార్పు తేవడమే మోదీ లక్ష్యం. దిల్లీలో సుపరిపాలన అందించేందుకు కట్టుబడి ఉన్నాం. దిల్లీ ప్రజలు సురక్షితమైన తాగునీరు, మంచి రహదారులు కోరుకుంటున్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ.. అబద్ధాలు ఆడే పరిశ్రమ లాంటిదని ఎద్దేవా చేశారు.

## ఢిల్లీలో మారోమారు చేతులెత్తేసిన కాంగ్రెస్

న్యూఢిల్లీ :

కాంగ్రెస్ మరోసారి ఢిల్లీ,లో చేతులెత్తేసింది. ఒకప్పుడు ఢల్లీకోటను అప్రతిహతంగా ఏలిన హస్తం పార్టీ వరుసగా మూడో సారి కూడా సున్నా సీట్లకే పరిమితమై రిక్త హస్తాలతో మిగిలింది. చివరకు ఢల్లీలో ఆ పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారిపోయింది. పంతాలకు పోయి తాను అవమానం పాలవడమే కాకుండా ఆప్ పార్టీకి కూడా కష్టాలు తెచ్చిపెట్టింది. 2008లో చివరిసారిగా ఢల్లీలో అధికారం సాధించిన కాంగ్రెస్ ఆ తర్వాత క్రమంగా బలహీన పడిరది.వ్యూహాత్మకంగా కాంగ్రెస్ చేసిన తప్పులు ఆ పార్టీతో పాటు ఆప్‌ను కూడా ఢల్లీ ఎన్నికల్లో దెబ్బకొట్టాయి. ఇండియా కూటమిలో భాగస్వాములైన కాంగ్రెస్, ఆప్ పార్టీల మధ్యన కొరవడిన సమన్వయం బీజేపీకి కలిసి వచ్చింది. ఇన్నాళ్లూ ఆప్‌తో కలిసి బీజేపీని తిట్టిన కాంగ్రెస్, ఢల్లీ ఎన్నికలకు వచ్చే సరికి ఆప్‌ను కూడా తీవ్రంగా విమర్శించింది. ఆ ద్వంద్వ నీతిని చాలా మంది హర్షించలేదు. అలాగే ఎన్నికల్లో నడిపించే నాయకుడు కూడా లేకుండా పోవడంతో కాంగ్రెస్ నామమాత్రపు పార్టీగా మిగిలిపోయింది. ఢల్లీ పీఠాన్ని 1998లో గెలుచుకున్న కాంగ్రెస్ వరుస విజయాలు సాధించి తనకు ఎదురు లేదనిపించుకుంది. షీలా దీక్షిత్ నాయకత్వంలో 1998, 2003, 2008 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించింది. అయితే ఆ తర్వాత ఢల్లీలో పరిస్థితి మారింది. 2012లో దేశ రాజధానిలో జరిగిన నిర్భయ ఘటన దేశం మొత్తాన్ని ఉలిక్కి పడేలా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతకు కారణమైంది. ఆ తర్వాత అన్నా హజారే, అరవింద్ కేజ్రివాల్ అవినీతిపై చేసిన వ్యతిరేక పోరాటం ఢల్లీలోనే కాదు, దేశం మొత్తం మీద కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించింది. అప్పట్నుంచి ఢల్లీలో కాంగ్రెస్ కోలుకోలేకపోయింది. 2013లో ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం కాంగ్రెస్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టింది. 2013 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్ బ్యాంక్ చాలా వరకు ఆప్ వైపు మొగ్గింది. దీంతో కాంగ్రెస్ కేవలం 8 సీట్లకే పరిమితమైంది. ఇక, 2015 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆ ఎనిమిది స్థానాలను కూడా కోల్పోయి చేతులెత్తేసింది. అప్పట్నుంచి వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా సాధించలేక చతికిలపడిరది. బీజేపీ విధానాలు, సిద్దాంతాలు నచ్చని వారు ఇంతకు ముందు కాంగ్రెస్ వైపు ఉండేవారు. ఆప్ వచ్చిన తర్వాత ఢిల్లీ, సరిహద్దు రాష్టాల్లో కాంగ్రెస్ మసకబారడం మొదలైంది. కాంగ్రెస్ సాంప్రదాయ ఓటు బ్యాంక్ ఆప్ వైపు మళ్లిపోయింది. అప్పట్నుంచి కాంగ్రెస్‌కు ఢల్లీలో సరైన నాయకుడే లేకుండాపోయాడు.

## మోడీపై నమ్మకంతో బిజెపి గెలుపు

'1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఆర్థిక సంస్కరణలను తెలుగుబిడ్డ పీవీ తీసుకువచ్చారు. 1995–2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుంది.. మౌలిక వసతులు వస్తాయి. తెలుగు రాష్టాల్లో 3వేల డాలర్ల (సుమారు రూ.2.63 లక్షలు) తలసరి ఆదాయం ఉంది. బిహార్‌లో తలసరి ఆదాయం ఇంకా 750 డాలర్లే ఉంది. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లాం. మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయి. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకం. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలికినట్టే. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ తలసరి ఆదాయం పెరిగింది. స్థిరమైన పాలన, పాలసీలు, గ్రోత్ గుజరాత్ అభివృద్ధికి కారణం. కొందరు నాయకులు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతి చేస్తున్నారు. కొందరు నేతల వల్ల రాజకీయాల్లో కాలుష్యం పెరుగుతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.



## డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం

**అమరావతి, నినాదం:**

ఢిల్లీ ఫలితాలు ప్రధాని నరేంద్ర మోడీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మోడీ లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకమని ప్రశంసించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడంతో జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికలలో బిజెపి విజయం శుభపరిణామం అని కొనియాడారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిజెపి హామీలను ప్రజలు నమ్మారని, మిత్రపక్ష నాయకులకు అభినందనలు తెలిపారు.

## అభివృద్ధి కోసం ఓటేశారు

న్యూఢిల్లీ, నినాదం:

ఢిల్లీ ఓటర్లు అభివృద్ధి కోరుకుంటున్నారని, అందుకే బిజెపికి పట్టం కట్టారని, ఇక అభివృద్ధి బాధ్యత తమదని ప్రధాని మోడీ అన్నారు. 27 ఏళ్లపాటు కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీపార్టీ పాలన చూసిన దిల్లీ ఓటర్లు ఈసారి భాజపా కు అవకాశం ఇచ్చారు. కమలం పార్టీకి భారీ విజయాన్ని కట్టబెట్టారు. అందుకుగానూ ప్రధాని మోదీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. దిల్లీ ఓటర్లకు సెల్యూట్ అంటూ ఎక్స్ వేదికగా సంతోషం వ్యక్తంచేశారు. భాజపాకు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టిన సోదరసోదరీమణులకు అభినందనలు తెలియజేశారు. ఇక అభివృద్ధి తమ గ్యారంటీ అన్నారు. 'అభివృద్ధి, సుపరిపాలన విజయం సాధించాయి. ఈ భారీ విజయం కోసం నిర్విరామంగా పనిచేసిన కార్యకర్తల పట్ల గర్వంగా ఉంది. దిల్లీ అభివృద్ధికి, ప్రజల జీవితాలు మెరుగుపరచడానికి అహర్నిశలు శ్రమిస్తామని హామీ ఇస్తున్నాం. అలాగే భారత్ అభివృద్ధిలో దిల్లీ ముఖ్యపాత్ర పోషించనుంది. ఇక్కడ ప్రజలకు సేవ చేయడానికి అంకితభావంతో ముందుకు వెళతాం' అని మోదీ తన పోస్టులో పేర్కొన్నారు. 70 స్థానాలున్న దిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికలు జరిగాయి. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ దాటేసింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది.

## కువైట్ వేధింపులు తాళలేకపోతున్నా

అమరావతి:

ఉపాధి కోసం కువైట్ వెళ్లి పని ప్రదేశంలో తాను పడుతున్న ఇబ్బందులను బాధితురాలు తెలిపింది. బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం కువైట్‌కు వెళ్లిన ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది 'నన్ను చాలా ఇబ్బందులు పెడుతున్నారు.. కాపాడండి' అంటూ వీడియోలో వాపోయింది. చాలీచాలని జీతాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవుల కష్టాల కడలి నుంచి గట్టెక్కడానికి ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారు. ఇబ్బందుల్లో ఉన్నామంటూ బాధితులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. తాజాగా కోనసీమ జిల్లాకు చెందిన మహిళ వీడియో అందరినీ కదిలిస్తోంది. బతుకుదెరువునకు కువైట్ వెళ్లిన ఓ మహిళకు అగచాట్లు తప్పలేదు. తనను ఓ గదిలో బంధించి చిత్రహింసలు పెడుతున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన ఏజెంట్ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని తెలిపింది. తనను కువైట్ తీసుకెళ్లిన ఏజెంట్ పెట్టే బాధలు భరించలేక స్వదేశానికి రప్పించేలా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకోవాలని వేడుకుంటూ ఆ మహిళ వీడియో విడుదల చేసింది. కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు ఆరు నెలల క్రితం ఓ ఏజెంట్ ద్వారా కువైట్‌కు వెళ్లింది. అక్కడ ఇళ్లలో పని చేసేందుకు ఓ ఏజెంట్ బాధితురాలని నియమించాడు. అక్కడ ఇళ్లలో పరిమితికి మించి పనులు చెప్పడంతో బాధిత మహిళ ఆ పనులు చేయలేకపోయింది. పనిలో నుంచి తీసేసి రూ.2 లక్షలు కట్టే వరకు వదిలేది లేదని ఆ ఏజెంట్ గదిలో బంధించాడు. తన పరిస్థితిని వివరిస్తూ కాకినాడ జిల్లా ఉప్పాడలోని తన కోడలు దుర్గకు ఆ మహిళ వీడియో పంపించింది. ఈ వీడియో చూసిన వారు బంధుమిత్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మహిళను స్వదేశానికి తీసుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# కేజ్రీవాల్ పతనం ఓ గుణపాఠం

రాజకీయాల్లో అవినీతిని ఊడ్చేస్తానంటూ ప్రగల్భాలు పలికి ..రాజకీయంగా అందలం ఎక్కి..అవినీతిని కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకున్న ఆప్ పార్టీని ఢిల్లీలో ప్రజలే ఊడ్చి పడేశారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన కేజ్రీవాల్ కేవలం ప్రధాని పీఠంపై కన్నేసి ఎప్పుడైతే రాజకీయాలు మొదలు పెట్టారో అప్పుడే ఆయన పతనం ప్రారంభం అయ్యిందని చెప్పాలి. అవినీతి వ్యతిరేక రాజకీయాలు కొనసాగించివుంటు కేజ్రీవాల్ రాజకీయాల్లో వజ్రంలా నిలిచేవారు. దేశ ప్రధాని పదవి కోరుకోకుండానే వచ్చేది. రాజకీయాలకు చుక్కానిగా ఉండేవారు. కానీ ఆయన ఢిల్లీలో పాగా వేయడంతోనే ఇక తనకు ఎదురులేదన్న రీతిలో అవినీతి పంకిలంలో కూరుకు పోయారు. ఆయన మంత్రులు, అనుచరులు, ఎమ్మెల్యేలు అంతా అందులో దిగబడ్డారు. యధారాజా తథా ప్రజా..అన్న సామెతలాగా ఆయనలాగే ఆయన అనుచరగణం రాజకీయాలు నడిపింది. అవినీతి అన్నది అగ్నికణం లాంటిది. దానిని పట్టుకుని సాగాలంటే ధైర్యం కావాలి. కానీ కేజ్రీవాల్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. అందుకే పదేళ్లుగా అందలమెక్కించిన ఢిల్లీ ప్రజలు విసుగుచెంది ఊడ్చేశారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరిన కేజ్రీవాల్ ఓటమిని ఇప్పుడు హజారేనే అభినందించే పరిస్థితి వచ్చింది. అవినీతికి దూరంగా ఉండాలని ఆయన పదేపదే హెచ్చరించినా కేజ్రీవాల్ పెడచెవిన పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలకు తానొక బ్రాండ్ అని ప్రచారం చేసుకున్న కేజ్రీవాల్ దానికి కట్టుబడి ఉండలేదు. అనేక అవినీతి కేసుల్లో తానూ, తన అనుయాయులు ఇక్కుకుని విలవిల్లాడుతూ..కేవలంమోడీని చూపి రాజకీయం చేశారు. అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుని పట్టుతప్పారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారని తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు ఊడ్చేశారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావానికి దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు సంచలనంగా మారిన ఆప్ ఇప్పుడు అడ్రస్ గల్లంతయ్యిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బిజెపి బాగా కష్టపడి పనిచేసిందనే కన్నా, ఆప్ తన సైద్ధాంతికత నుంచి తప్పుకోవడమే ఓటమికి కారనమని చెప్పుకోవాలి. ప్రజలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, ఉచిత విద్య లాంటి నినాదాలతో మార్మోగించిన కేజ్రీవాల్ అసలు సమస్యలు పక్కన పెట్టారు. ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంచినీటి సరఫరాకు కారణమైన యమునా నది కాలుష్యం గురించి మాట్లాడలేదు. మోడీని, బిజెపిని విమర్శించడమే రాజకీయంగా ముందుకు సాగారు. అందుకే పదేళ్లుగా అధికారంలో ఉన్నా..లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆలోచించారు. చివరకు కేజ్రీవాల్‌ను కూడా ఓడిరచేలా చేశారు. సిఎం అతిశీని కూడా ఓడిరచారు. రాజకీయాల్లో హీరియిజం ఉండాలి. శత్రువును ఎదుర్కొనే ధైర్యం ప్రదర్శించాలి. కానీ అలాంటివేవీ కేజ్రీవాల్ చేయలేదు. రాజకీయాల్లో అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆప్ అనతి కాలంలోనే అవినీతి పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ క్రమంలో ఢిల్లీలో ఓటమి అన్నది కేజ్రీవాల్ స్వయంకృతం. నిజాయితీగా ఢిల్లీలో పాలన చేసివుంటే ఆయన ప్రతిభ ఇనుమడిరచేది. ప్రజలు ఆదరించేవారు. కానీ అది వదిలిపెట్టి దేశమంతా తిరిగి, తానే ప్రధాని కావాలన్న దురాలోచనలో రాజకీయాలు చేసి చతికిలపడ్డ తీరు..భారత రాజకీయాల్లో ఓ గుణపాఠం లాంటివి. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడిరది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీలో లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలసి అవినీతి స్కామ్‌లో ఇరుక్కోవడం ఆయన పతనానికి నాంది పలికింది. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇవన్నీ గమనిస్తూ వచ్చిన ప్రజలు రాజకీయాల్లో అబద్దాలుచెప్పే వ్యక్తిగా గుర్తించారు. అబద్దాలుచెప్పేవారిని ప్రజలు పెద్దగా పట్టించుకోరు. కానీ నిజాయితీగా ఉంటానంటూ అబద్దాలుచెబితే మాత్రం సహించరు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా.. అవినీతి లేనిదే కేసులు చుట్టుకోవు. మోడీని నిందించినంత మాత్రాన తన అవినీతిని కప్పిపుచ్చు కోలేరు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కూడా గుణపాఠం లాంటివే. తన రాజకీయ ధోరణిని కాంగ్రెస్ మార్చుకోవాల్సి ఉంది. కుటుంబ రాజకీయాలు చేసినా, ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు ఇకముందు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలతో దేశ ప్రధాని కావడమే లక్ష్యమన్న రీతిలో ముందుకు సాగారు. పరమపద సోపాన పటంలో పెద్దపాము మింగితే పడ్డట్లుగా కిందపడ్డారు. ఇప్పుడు ఆయన అవినీతి వ్యతిరేక మాటలు చెబితే ఇక ప్రజలు నమ్మరు. ఏం చెబితే , ఏం చేస్తే రాకీయంగా ఎదుగగలమో కొత్తగా ఆలోచించాలి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఓ రాజకీయ గుణపాఠంగా చూడాలి.

## మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి

**అప్పుడు కూటమి ఏర్పాటు అవసరమేముంది**

**ఢిల్లీ ఫలితాల తీరుపై కాశ్ఈమర్ సిఎం ఓమర్ అబ్దుల్లా**

**ఆప్, కాంగ్రెస్‌ల తీరుపై అసహనం**

శ్రీనగర్ : దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్‌ను దాటి దూసుకుపోతోంది. అధికార ఆమ్‌ఆద్మ ఓడిపోగా, కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ ఆప్, కాంగ్రెస్‌లకు చురకలు అంటించారు. దిల్లీలో బలం ఉన్న ఆప్‌కు కాంగ్రెస్ సహకరించలేదని, అందువల్లే ఎన్నికల ఫలితాల్లో వెనకబడిపోతున్నారని మండిపడ్డారు. ఇంకా మిలో మిరే కొట్టుకుంటూ ఉండండి అంటూ వారి తీరుపై అసహనం వ్యక్తంచేశారు. దిల్లీ ఎన్నికల విషయంలో 'ఇండియా' కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. దాంతో ఇరుపార్టీలు వేరువేరుగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించాయి. అంతేకాకుండా ఎన్నికల ప్రచారాల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆప్‌పై పలు ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమికి ప్రాముఖ్యం తగ్గిపోయిందంటూ ఆప్ సహా కూటమి నేతలు అసహనం వ్యక్తంచేశారు. దీనివల్ల ఆగ్రహానికి గురైన ఒమర్‌అబ్దుల్లా కలసికట్టుగా లేకపోతే కూటమికి ముగింపు పలకాలంటూ వ్యాఖ్యానించారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. ఎన్నికల సమయంలో స్థానిక పార్టీలు బలంగా ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పోటీ చేయకుండా వారికే అవకాశం ఇవ్వాలనే ఒప్పందంతో ఈ కూటమి ఏర్పడిరది. కాగా ఆప్ అధికారంలో ఉన్న దిల్లీలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అప్పటికే జరిగిన లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయాన్ని ఎదుర్కోవడంతో ఆప్ దానికి అంగీకరించలేదు. దీంతో రెండు కూటమి పార్టీలు ఒంటరి పోరుకు సిద్ధమయ్యాయి.

# మోడీ రాజకీయాలతో చిత్తయిన కేజ్రీవాల్

**సొంత నియోజకవర్గంలోనే ఓటమి చెందేలా వ్యూహాలు**

**మోడీని ఎదిరించాలని చూసి దెబ్బతిన్న ఆమ్ ఆద్మీ**

న్యూఢిల్లీ :

రాజకీయాల్లో ఎత్తులు పై ఎత్తులు..వ్యూహాలు, ప్రతి వ్యూహాలు సహజం. ఎదుటి పార్టీని బట్టి వ్యూహాలు పన్నాలి. అలా రాజకీయాలను మలుపుతిప్పడంతోనే అధికారం సాధ్యం. బిజెపి ఇప్పుడు ఇదే ఎత్తుగడలతో పనిచేస్తోంది. బిజెపి ఎక్కడా మడికట్టుకుని పాతకాలపు బూజుపట్టిన సిద్ధాంతాలతో లేదు. మోడీ అధికారం చేపట్టాక, రాజకీయాల గతిని మార్చారు. అందుకే ఆప్‌ను దెబ్బ కొట్టేందుకు తిరుగలేని వ్యూహం రచించారు. అవినీతి వ్యతిరేక నినాదంతో వచ్చిన కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయే వరకు వేచిచూసింది. అక్కడి నుంచే ఇక ఎదురుదాడితో రాజకీయం మొదలు పెట్టి, ఢిల్లీలో తిరుగులేని దెబ్బ కొట్టింది. బెంగాల్లో అనుసరించిన వ్యూహాన్ని బిజెపి ఢిల్లీలో అనుసరించింది. మమతా బెనర్జీ బెంగాల్లో గెలిచినా, ఎమ్మెల్యేగా ఓడారు. ఆమెను కదలకుండా చేయడంలో వ్యూహం పన్నారు. ప్రచారంలో దూకుడు ప్రదర్శించకుండా చేశారు. ఇప్పుడు కేజ్రీవాల్ విషయంలో అదే చేశారు. కేజ్రీవాల్‌ను ఓడిరచేందుకు వేసిన ఎత్తులు ఫలించాయి. వ్యూహాలు అనుకూలించాయి. ఆమ్ ఆద్మీ పేరుతో నేనో సామాన్యుడిని.. మిలో ఒకడినంటూ రాజకీయాల్లోకి వచ్చి.. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు గెలిచి.. ముఖ్యమంత్రిగా పనిచేసిన అరవింద్ కేజ్రీవాల్ మరో సామాన్యుడి చేతిలో ఓడిపోయారు. ఢిల్లీసిఎంగా ఉంటూ.. జాతీయ రాజకీయాల్లో మోదీని నిలువరించే నాయకుడిని తానేనంటూ దేశ వ్యాప్తంగా ఆప్‌ను విస్తరించే పనిలో పడ్డారు. ఢిల్లీ తర్వాత పంజాబ్‌లో ఆప్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశం దృష్టిని ఆకర్షించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్‌ను కాదని, తనకు మద్దతు ఇచ్చేలా రాజకీయ వ్యూహాలు పన్నారు. చివరికి మోదీ పన్నిన వ్యూహంలో చిక్కుకున్నారు.




**న్యూఢిల్లీ శాసనసభ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన అరవింద్ కేజ్రీవాల్.. నాలుగోసారి అదే నియోజవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు.**

తన ప్రత్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్‌పై స్వల్ప తేడాతో ఓటమి చెందారు. తక్కువ మెజార్టీతో ఓడిపోయినప్పటికీ ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బగా చూడాల్సి ఉంటుంది. తనను చూసి మిగిలిన 69 మంది ఆప్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేసిన కేజ్రీవాల్.. తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం బిగ్ షాక్‌గా చెప్పుకోవాలి. ముఖ్యంగా ఢిల్లీలో అధికారంలోకి రావడంతో పాటు కేజ్రీవాల్‌ను ఓడిరచాలని మోదీ టార్గె ట్‌గా పెట్టుకున్నారు. బయటకు చెప్పకపోయినప్పటికీ కేజ్రీవాల్‌ను రాజకీయంగా దెబ్బతీయాలంటే ఆయన సొంత నియోజకవర్గంలో ఓడిరచాలని టార్గె ట్ ఫిక్స్ చేసి మరీ కేజ్రీవాల్‌ను ఓడిరచారనే ప్రచారం జరుగుతోంది. కేజ్రీవాల్ దేశ వ్యాప్తంగా తన పార్టీని విస్తరించే పనిలో మోదీని టార్గెట్ చేశారు. పరుష పదజాలంతో కేంద్రప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంతో పాటు.. ముఖ్యంగా మోదీపై పదునైనా విమర్శలు చేసేవారు. కాంగ్రెస్ పరిస్థితి ప్రస్తుతం అంతంత మాత్రంగానే ఉండటంతో ఢిల్లీలో ఈసారి గెలిస్తే దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచనలో కేజ్రీవాల్ ఉన్నారు. కాంగ్రెస్ లేకుండా అన్ని ప్రాంతీయ పార్టీలతో కలిపి ఓ కూటమిని ఏర్పాటుచేయాలనే ప్లాన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో కేజ్రీవాల్‌ను ఎమ్మెల్యేగా తన సొంత నియోజవకర్గంలో ఓడిరచాలనే లక్ష్యంతో పర్వేష్‌ను రంగంలోకి దింపారు.

**మోదీ తన లక్ష్యసాధనలో సక్సెస్ అయినట్లు ప్రస్తుతం ఫలితాల సరళి చూస్తే అర్థమవుతోంది.**

విద్యావంతులు, ఉద్యోగులు ఓట్లు వేసే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులోనూ కేజ్రీవాల్ వెనుకబడ్డారు. ఆ తర్వాత ఈవీఎంల ఓట్ల లెక్కింపులో రెండు, మూడు రౌండ్లు స్వల్ప మెజార్టీ కనబర్చినప్పటికీ రెండు నుంచి మూడు వందలకు మించి అధిక్యం కనబర్చలేదు. మొత్తం 13 రౌండ్లకు గానూ మొదటి రౌండ్‌లో కేజ్రీవాల్‌పై పర్వేశ్ 74 ఓట్ల మెజార్టీ సాధించారు. రెండో రౌండ్‌లో కేజ్రీవాల్ 328 ఓట్లు ఎక్కువ సాధించారు. దీంతో కేజ్రీవాల్ స్వల్ప అధిక్యాన్ని కనబర్చారు. మూడో రౌండ్‌లో కేజ్రీవాల్ దాదాపు 90 ఓట్లు పర్వేష్‌పై ఎక్కువగా సాధించారు. ఆ తర్వాత నాల్గవ రౌండ్ పర్వేష్ అధిక్యం సాధించగా.. ఐదో రౌండ్‌లో కేజ్రీవాల్ అధిక్యాన్ని సాధించారు. ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదో రౌండ్‌లో పర్వేష్ అధిక్యాన్ని సాధించారు. దీంతో పది రౌండ్లు ముగిసే సమయానికి పర్వేష్ .. కేజ్రీవాల్‌పై 1844 ఓట్ల అధిక్యాన్ని కనబర్చారు. మిగిలిన మూడు రౌండ్ల లెక్కింపు తర్వాత పర్వేష్ స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు.

## ఆప్ ఓటమి స్వయంకృతమన్న ఆమ్ ఆద్మీ

**కేజ్రీవాల్‌అ వినీతే కొంపముంచిందన్న హజారే**

ముంబయి:

ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై అన్నా హజారే స్పందించారు. అధికార దాహంతోనే మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ హారే ఓడిపోయారని ధ్వజమెత్తారు. కేజ్రీవాల్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. లిక్కర్ స్కామ్‌తో కేజ్రీవాల్ అప్రతిష్ఠపాలయ్యారని, అందుకే ఆప్ ను ప్రజలు ఓడిరచారరని దుయ్యబట్టారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి దూసుకుపోతోంది. ఇప్పటివరకు జరిగిన ఓట్ల లెక్కింపులో బిజెపి మ్యాజిక్ ఫిగర్ 36 దాటింది. ప్రస్తుతం బిజెపి 46స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా అధికార పార్టీ ఆప్ 24 సీట్లలో ముందంజలో ఉంది. కేజ్రీవాల్‌తో పాటు సిఎం అతిషి కూడా ఓటమి చెందారు. ఈ క్రమంలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై స్పందించారు.

ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి మంచి క్యారెక్టర్ ఉండాలని, మంచి ఆలోచనపరులనే ప్రజలు ఎన్నుకుంటారంటూ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పార్టీ ఓటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పటినుంచో ఎన్నికల విషయంపై కేజ్రీవాల్ ను హెచ్చరించినా, వాటిని పెడచెవిన పెట్టారని.. దాని ఫలితమే ఇదన్నారు అన్నా హజారే. ఎన్నికల్లో పోటీ చేయడంపై పలుమార్లు హెచ్చరించాను. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థికి మంచి వ్యక్తిత్వంతో పాటు, మంచి ఆలోచనలు ఉండాలని నేను భావిస్తాను. వ్యక్తికి సంబంధించిన క్లీన్ ఇమేజ్ ఉండాలి. లేకపోతే ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆప్ నేతలు అవినీతి ఆరోపణల్లో చిక్కుకుని జైలుకు వెళ్లారు. ఇలాంటివి ఉండకూడదని చాలా కాలం నుంచి చెబుతున్నాను. ఆప్ నేతలు లిక్కర్ స్కామ్, అనివీతి ఆరోపణలలో చిక్కుకున్నారు. వాటి ఫలితంగా అరవింద్ కేజ్రీవాల్ ఇమేజ్ దెబ్బతింది. అందువల్లే ఆప్ నేతలకు, కేజ్రీవాల్‌కు ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ప్రజలకు సేవ చేయడం భగవంతుడికి సేవచేయడమేనని, అలాంటి భావన లేకుంటే ఏ పార్టీ కూడా రాణించదని అన్నారు.

# ఆధునిక భారతదేశ గాంధీ 'ఆమ్టే'

**ఫిబ్రవరి 9, బాబా ఆమ్టే వర్ధంతి సందర్భంగా..**

దీపావళి పండగ నాడు మిఠాయిలు, టపాసులు కొనుక్కోమని తన తల్లి ఇచ్చిన నాణేలతో దుకాణానికి పరిగెడుతున్న బాలుడికి 'ఈ అంధుడికి ఒక్కపైసా ఇవ్వండి భగవాన్' అన్న అంధుని ఆర్తనాదాలు చెవిన పడ్డాయి. ఆ బాలుడు తన దగ్గరున్న పెద్దమొత్తంలో ఉన్న నాణేలన్నీ ఆ బిచ్చగాడి డబ్బాలో వేయగా, ఆ బిచ్చగాడు ' నాకు చూపులేదని నాడబ్బాలో దయచేసి రాళ్ళు వేయొద్దు బాబు ! ' అన్నాడు. ఇవి రాళ్ళు కాదు నిజంగా డబ్బులే , కావాలంటే చేతితో తడిమి చూసుకో అన్న ఆ బాలుడు మాటలు విని బిచ్చగాడు తడిమి చూసి అవి నాణేలు అని తెలియగానే తన కళ్ళవెంట ఆనందభాష్పాలు రాల్చాడు ! ఆ సంఘటన చూసి బాలుడు ఏడుపు ఆపుకోలేక ఇంటికి పరిగెత్తి 'ఇలాంటి వారికోసం పెద్ద అయిన తరువాత ఏదైనా చేయాలి ' అని ఆ పసి హృదయంలో ముద్రించుకున్నాడు. ఆయన ఎవరో కాదు ! ఆయనే బాబా ఆమ్టే ! ఇప్పటి తరానికి ఈయన తెలిక పోవచ్చు ! కానీ తెలియపర్చాల్సిన బాధ్యత మన మీద ఉంది.

### కుష్టు వ్యాధిపై యుద్ధం:


బాబా ఆమ్టే అసలు పేరు మురళీధర్ దేవీదాస్ ఆమ్టే. ఆయన తల్లిదండ్రులు ముద్దుగా ' బాబా ' అని పిలిచేవారు. 26 డిసెంబర్ 1914లో మహారాష్ట్రలోని హింగన్‌ఘాట్‌లో ఒక ఉన్నత దేశస్థ బ్రాహ్మణ జాగిర్దార్ కుటుంబంలో జన్మించారు. ఆయన చిన్నప్పుడు చాలా విలాసవంతమైన జీవితంలో పెరిగారు. ఉన్నత కుటుంబంలో జన్మించి కూడా భోగభాగ్యాలను వదిలి అణగారిన వర్గాల మేలు కొరకై జీవితాంతం కృషిసల్పిన అతని కృషి మరవలేనిది. బాహ్య ప్రపంచంలో ప్రజల బాధలను చూడకుండా ఉండటానికి ఏర్పాటు చేయబడిన భారీ అడ్డంకులకు వ్యతిరేకంగా అతను తిరుగుబాటు చేశారు. కుష్టు వ్యాధిని ఒక వ్యాధిగా చికిత్స చేయడం చుట్టూ ఉండే అజ్ఞానాన్ని తొలగించడానికి అతను పోరాడారు. కుష్టు వ్యాధి అత్యంత అంటువ్యాధి అనే విస్తృతమైన భావనను తోసిపుచ్చే ప్రయత్నంలో అతను కుష్టురోగి నుండి బాసిల్లిని తనలోకి ఇంజెక్ట్ చేయడానికి కూడా అంగీకరించారు. కుష్టు వ్యాధితో బాధపడుతున్న వ్యక్తుల సంరక్షణ, చికిత్సకు ప్రాధాన్యత ఇచ్చి వారిని ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చారు. బాధితుల మధ్య నివసించారు. వారికి వైద్య సంరక్షణ లభించేలా చూసుకున్నారు. ఇది వారి వ్యాధి దుఃఖానికి ముగింపు పలికింది. చికిత్స పొంది కోలుకున్న రోగుల కోసం చిన్న తరహా హస్తకళల తయారీ, వృత్తి శిక్షణను ఏర్పాటు చేసి, వారు తయారు చేసిన వస్తువులను సేకరించి విక్రయించి వారికి ఆర్థిక స్వావలంబన కలిగించారు.

### మూడు ఆశ్రమాలు స్థాపన:

మహారాష్ట్రలో కుష్టు రోగులు, దివ్యాంగులు, నిరుపేద సాధారణ ప్రజల సంరక్షణ, పునరావాసం కోసం మూడు ఆశ్రమాలను స్థాపించారు. 1949 ఆగస్టు 15న తన భార్య సాధన ఆమ్టేతో కలిసి ఆనందవన్లో ఒక చెట్టు కింద కుష్టువ్యాధి ఆసుపత్రిని స్థాపించారు. ఇది కుష్టు, ఆర్థోపెడిక్ వైకల్యాలు, దృష్టి, వినికిడి లోపాలు ఉన్నవారు, ఆదిమ గిరిజన సభ్యులతో సహా వేలాది మంది వెనుకబడిన వ్యక్తులు తమను తాము పోషించుకునే సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడింది. 1973లో గడ్చిరోలి జిల్లాలోని మాడియా గోండ్ గిరిజన ప్రజల కోసం ఆమ్టే లోక్ బిరాదరి ప్రకల్ప్‌ను స్థాపించారు.

### ఆధునిక భారతదేశ గాంధీ :

బాబాఆమ్టే గాంధీజీ సిద్ధాంతాలను నమ్మి పూర్తిగా ఆచరించిన మహనీయుడు. గాంధీజీతో పరిచయమైన తరువాత అతనితో



పాటు కొద్ది రోజులు సేవాగ్రామ్ ఆశ్రమంలో గడిపి గాంధీజీ శిష్యుడిగా మారి, ఆయన సిద్ధాంతాలను పూర్తిగా వంటపట్టించుకున్నారు. న్యాయశాస్త్రంలో శిక్షణ పొందిన ఆయన భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో వలస ప్రభుత్వం ఖైదు చేసిన భారత నాయకులకు డిఫెన్స్ న్యాయవాదిగా పనిచేసారు. ఆ సమయంలోనే గాంధీజీ బాబాఆమ్టేకు అభయ సాధక్ అనే బిరుదు ఇచ్చారు. కుష్టురోగులకు భయపడక వారి సంక్షేమానికి ఇతను చేస్తున్న కృషి ఫలితమే ఆ బిరుదు. ఆ తరువాత బాబా ఆమ్టే సిద్ధాంతాలపై కూడా గాంధీజీ ప్రభావం చాలా పడింది. శేషజీవితం అణగారిన వర్గాల కొరకే గడపడమే కాకుండా, వస్త్రధారణలో ఖద్దరు బట్టలనే ధరించడం ఇత్యాది విషయాలలో ఆ ఇద్దరిలో సామ్యముంది. అంతేకాదు ఆశ్రమాల్లో గడుపుతూ పూర్తి శాకాహార భోజనం చేస్తూ జీవనం గడిపారు. స్వయంసమృద్ధి గ్రామాలు ఉండాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వ అవినీతి, అసమర్థత, నాసిరకం, దూరదృష్టితో కూడిన ప్రణాళికను ఎదుర్కోవడానికి ఆమ్టే గాంధీ మార్గాన్ని అనుసరించారు.

**ఆయనను ఆధునిక భారతదేశ గాంధీ అని కూడా పిలుస్తారు.**

### ఎన్నో పోరాటాలు ఆరాటాలు:

బాబా ఆమ్టే ఇతర సామాజిక కారణ కార్యక్రమాలలో కూడా పాల్గొన్నారు. 1985లో ఆయన మొదటి నిట్ ఇండియా మిషన్ ఫర్ పీస్‌ను ప్రారంభించారు. 72 సంవత్సరాల వయసులో ఆయన కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 3000 మైళ్లకు పైగా నడిచి, భారతీయ ప్రజలలో ఐక్యతను ప్రేరేపించారు. మూడు సంవత్సరాల తరువాత అస్సాం నుండి గుజరాత్ వరకు 1800 మైళ్లకు పైగా ప్రయాణించి రెండవ మార్చ్ నిర్వహించారు. గాంధీజీ బ్రిటీష్ వారిపై అహింసా పోరాటం జరిపినట్లే మేధాపాట్కర్తో కలిసి, నర్మదా నదిపై సర్దార్ సరోవర్ ఆనకట్ట నిర్మాణం కారణంగా స్థానిక నివాసితుల అన్యాయమైన స్థానభ్రంశం, పర్యావరణానికి జరిగిన నష్టానికి వ్యతిరేకంగా నర్మదా బచావో ఉద్యమంలో కూడా ప్రభుత్వ నిర్ణయానికి విరుద్ధంగా అహింసాయుత పోరాటం కొనసాగించారు. అంతేకాక పర్యావరణ సామరస్యం, వన్యప్రాణుల సంరక్షణ విలువ గురించి ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నాలతో సహా వివిధ సామాజిక సమస్యలకు ఆమ్టే తన జీవితాన్ని అంకితం చేశారు.

### ఆయన కుటుంబమూ అంతే :

బాబా కుమారులైన వికాస్, ప్రకాష్ ఇద్దరూ కూడా తండ్రి వలె సమాజసేవకై పాటు పడుతున్నారు. ప్రకాష్ ఆమ్టే జీవన సహచరియైన మందాకిని ఆమ్టేతో కలిపి సంయుక్తంగా 2008లో రామన్ మెగసెసే అవార్డు పొందారు.


## ఢిల్లీ ఫలితాలు మోడీపై నమ్మకానికి నిదర్శనం : పవన్‌కళ్యాణ్



**అమరావతి, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్) :** ఢిల్లీ ఫలితాలు ప్రధాని నరేంద్ర మోడీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మోడీ లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకమని ప్రశంసించారు. డిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడంతో జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయం శుభపరిణామం అని కొనియాడారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిజెపి హామీలను ప్రజలు నమ్మారని, మిత్రపక్ష నాయకులకు అభినందనలు తెలిపారు.

## మోడీపై నమ్మకంతో బీజేపీ గెలుపు

- ఢిల్లీ ఫలితాలపై చంద్రబాబు వ్యాఖ్య



**అమరావతి, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్) :** ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఉన్న నమ్మకంతోనే దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దిల్లీ ఎన్నికల ఫలితాలపై ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. దిల్లీ ప్రజలు సరైన సమయంలో సరైన పార్టీని ఎన్నుకున్నారన్నారు. '1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఆర్థిక సంస్కరణలను తెలుగుబిడ్డ పీవీ తీసుకువచ్చారు. 1995–2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుంది.. మౌలిక వసతులు వస్తాయి. తెలుగు రాష్ట్రాల్లో 3వేల డాలర్ల (సుమారు రూ.2.63 లక్షలు) తలసరి ఆదాయం ఉంది. బిహార్‌లో తలసరి ఆదాయం ఇంకా 750 డాలర్లే ఉంది. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లాం. మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయి. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకం. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలికినట్టే. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ తలసరి ఆదాయం పెరిగింది. స్థిరమైన పాలన, పాలసీలు, గ్రోత్ గుజరాత్ అభివృద్ధికి కారణం. కొందరు నాయకులు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతి చేస్తున్నారు. కొందరు నేతల వల్ల రాజకీయాల్లో కాలుష్యం పెరుగుతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## అన్నిరంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

- ఏపీ అవినాశ్ రెడ్డి ఘాటు విమర్శలు



**వైఎస్ఆర్ కడప, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్) :** కూటమి ప్రభుత్వం అన్ని విధాలా విఫలం అవుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్ జిల్లా జెడ్పీ మీటింగ్ అనంతరం అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ' రైతులకు రూ.20 వేలు ఇస్తామన్నారు. ఇంతవరకు ఇచ్చింది లేదు. మా అధినేత వైఎస్ జగన్ 9 గంటల విద్యుత్ సరఫరా ఇస్తే దాన్ని 7 గంటలకు కుదించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదే జరిగితే. రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. పంటల బీమా లేదు. కనీసం బీమా ప్రీమియం కూడా రైతులే కట్టుకోవాల్సి వస్తోంది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ దరఖాస్తులు వేలల్లో పెండింగులో ఉన్నాయి. వాటినీ మంజూరు చేయడం లేదు. గతంలో ఉన్న పథకాలూ అమలు చేయడం లేదు. గొప్పలు చెప్పుకున్న సూపర్ సిక్స్ అమలు అంతకన్నా లేదు. కానీ ఈ 9 నెలల్లో రూ.1.40 లక్షల కోట్లు అప్పు మాత్రం తెచ్చారు..ఎక్కడ ఖర్చు చేశారో తెలియదు. చంద్రబాబు అనుభవం ఉన్న ఆర్థిక వేత్త అని చెప్పుకుంటారు. ఆయన కచ్చితంగా సూపర్ సిక్స్ అమలు చేసి తీరాల్సిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే ఆనాడు హామీలు ఇచ్చారు కదా. హామీలు అమలు చేయాల్సిన బాధ్యత వారిదే. ఆనాడు అలవిగాని హామీలు ఇచ్చి..ఓటరు దేవుడా అంటూ దండాలు పెట్టి ఇప్పుడు ఘోరంగా మోసం చేస్తున్నారు. ' అని అన్నారు.

## మోడీపై విశ్వాసం మరోమారు రుజువైంది

- ఢిల్లీ ఫలితాలపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్య

**అమరావతి, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్) :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయాన్ని అందుకోవడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఢిల్లీలో బీజేపీ విజయంపై స్పందించిన జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై విశ్వాసం మరోమారు రుజువైందన్నారు.. 2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా నరేంద్ర మోడీ చిత్తశుద్ధితో పరిపాలన సాగిస్తున్నారు. సంక్షేమాన్ని విస్మరించని అభివృద్ధి కార్యక్రమాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు ఇస్తున్నారు. నరేంద్ర మోడీ నిర్దేశిరచిన లక్ష్యాన్ని అందుకోవడంలో దేశ రాజధాని ఢిల్లీ పాత్ర అత్యంత కీలకంగా పేర్కొన్నారు.. ఈ తరుణంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి ఘన విజయం సాధించడం స్వాగతించదగ్గ పరిణామం అన్నారు పవన్ కల్యాణ్.. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయి. ఢిల్లీ అభివృద్ధికి, దేశ రాజధానిలోని ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలు ప్రజల మెప్పు పొందాయి. నరేంద్ర మోడీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని అక్కడి ప్రజలు విశ్వసించారు. కేంద్ర హోం శాఖామాత్యులు అమిత్ షా.. దేశ రాజధాని ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకొన్నారు. ఆయన రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలను ఇచ్చాయి. కేంద్ర ఆరోగ్య శాఖామాత్యులు, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా.. కూటమిని ముందుకు తీసుకువెళ్లడంలో సఫలీకృతులయ్యారని పేర్కొన్నారు.. ఇక, ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో విజయానికి మూల కారకులైన ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీజేపీ, దాని మిత్ర పక్ష నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ.. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు..

## అప్పు తీసుకుని బెదిరిస్తున్న జనసేన నేత

- జనసేన నేతపై ఓ మహిళ సెల్ఫీ వీడియో

**తిరుపతి, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్) :** తిరుపతి జనసేన ఇన్‌చార్జ్ కిరణ్ రాయల్ అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చిందో మహిళ. తన వద్ద కోటి రూపాయిలకు పైగా అప్పు తీసుకోవడమే కాకుండా తనను బెదిరిస్తున్నాడని లక్ష్మి అనే మహిళ పేర్కొంది. ఈ మేరకు ఓ సెల్ఫీ వీడియో విడుదల చేసింది. తాను అప్పు చేసి నగలు తాకట్టు పెట్టి ఆ మొత్తాన్ని ఇచ్చానని స్పష్టం చేసింది. 'నావద్ద నుంచి తిరుపతి జనసేన ఇన్‌చార్జ్‌గా ఉన్న కిరణ్ రాయలఅనే వ్యక్తి కోటి 20 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు తీర్చమని అడిగితే తన పిల్లల్ని చంపుతానని బెదిరిస్తున్నాడు. నేను కూడా అప్పు చేయడమే కాకుండా ఉన్న నగల్ని తాకట్టు పెట్టి ఆ డబ్బును తెచ్చాను. రూ. 30 లక్షలు ఇచ్చేందుకు బాండ్స్, చెక్ రాసిచ్చాడు. నన్ను బెదిరించి, భయపెట్టి వీడియో తీసుకున్నారు. నాకు అప్పులు ఇచ్చిన వాళ్ల వద్ద నుంచి ఒత్తిళ్లు ఎక్కువ అయ్యాయి. నాకు చావే శరణ్యం' అంటూ సెల్ఫీ వీడియో విడుదల చేసింది లక్ష్మి అనే మహిళ. తనకు ఆత్మహత్యే శరణ్యమంటూ ఆవేదన వ్యక్తం చేసింది. కాసేపటికే ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ప్రస్తుతం ఆమెకు తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

# ఢిల్లీ అభివృద్ధి కోసం బీజేపీకి పట్టంకట్టిన ప్రజలు

- కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



**అమరావతి, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్) :** ఢిల్లీ అభివృద్ధి కోసం ప్రజలు ప్రధాని మోదీకి పట్టంకట్టారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సంక్షేమం, తాయిలాలతో ప్రజలను మభ్యపెట్టాలని కేజ్రీవాల్ చూశారని విమర్శించారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు తాము ప్రచారం చేసినప్పుడే కనిపించిందని అన్నారు. ఢిల్లీలో వెహికల్ పొల్యూషన్‌తో పాటు పొలిటికల్ పొల్యూషన్ ఉందని అన్నారు. బీజేపీ గెలుపుతో పొలిటికల్, వెహికల్ పొల్యూషన్ పోతాయని చెప్పారు. సీఎం చంద్రబాబు, తాను ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారం చేసిన చోట బీజేపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన వారు ఏం మాట్లాడాలనేది ముందుగానే నిర్ణయించుకుంటారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకున్నారని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ మాటలు ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకున్నారని అన్నారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలకు తాగునీరు, సరైన రోడ్లు కూడా ఇవ్వలేకపోయారని మండిపడ్డారు. కేజ్రీవాల్ మంచి చేస్తారని రెండుసార్లు గెలిపిస్తే అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారని చెప్పారు. నీతి నిజాయితీతో రాజకీయం చేస్తానని గెలిచిన కేజ్రీవాల్ ఆ విధంగా చేయలేకపోయారని .. అందుకే ప్రజలు ఆప్‌ను ఘోరంగా ఓడించారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

**27 ఏళ్ల తరువాత బీజేపీ అధికారంలోకి వచ్చింది: అడ్డూరి శ్రీరామ్**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో ఏపీ కమలం నేతలు సంబురాలు చేసుకుంటున్నారు. బీజేపీ ఏపీ కార్యాలయంలో ఆనందోత్సవాలు మిన్నంటాయి. ఢిల్లీ గడ్డ బీజేపీ అడ్డా అనే నినాదాలతో బాణసంచా కాల్చి, బీజేపీ నాయకులు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేత అడ్డూరి శ్రీరామ్ మీడియాతో మాట్లాడారు. 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఢిల్లీలో బీజేపీ అధికారం చేపట్టిందని గుర్తుచేశారు. అవినీతి, అక్రమాల ఆరోపణలు ఎదుర్కొవటంతో ఆమ్ ఆద్మీ పార్టీని ప్రజలు తిప్పి కొట్టారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీలో అధికారంలో ఉన్నా అవినీతి పార్టీలను ప్రజలు తరిమి కొట్టారని చెప్పారు. రానున్న రోజుల్లో దక్షిణాది రాష్ట్రాల్లో కూడా బీజేపీకి ప్రజలు అధికారం ఇస్తారని తెలిపారు. ఢిల్లీలో బీజేపీకి అధికారం కట్టబెట్టిన ప్రజలకు అడ్డూరి శ్రీరామ్ ధన్యవాదాలు తెలిపారు.

**అవినీతే ఆప్ కొంప ముంచింది: శివన్నారాయణ**

బీజేపీకి అన్నివర్గాల నుంచి ఆదరణ లభించిందని ఏపీ బీజేపీ అధికార ప్రతినిధి శివన్నారాయణ తెలిపారు. అవినీతి అంతం అంటూ అధికారంలోకి ఆమ్ ఆద్మీ పార్టీ వచ్చిందని.. కానీ ఆ అవినీతిలోనే కేజ్రీవాల్ కూరుకుపోయారని విమర్శించారు. యమున నది కాలుష్యం అంటూ బీజేపీపై విమర్శలు చేశారని.. కానీ ప్రజలు మాత్రం బీజేపీ భారతదేశం విలువలు పెంచిన పార్టీ అని తెలుసుకున్నారని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ సాధారణ పార్టీ అని చెప్పి... ఇక్కడ జగన్ ఏ విధంగా ప్యాలెస్‌లు కట్టుకున్నారో... ఢిల్లీలో కేజ్రీవాల్ కూడా అదే విధంగా వ్యవహారించారని ఆరోపించారు. అందుకే ఆప్‌ను ప్రజలు తిప్పి కొట్టారని శివన్నారాయణ పేర్కొన్నారు.

# కువైట్ వేధింపులు తాళలేకపోతున్నా

- రక్షించాలని మంత్రికి వేడుకోలు



**అమరావతి, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్) :** ఉపాధి కోసం కువైట్ వెళ్లి పని ప్రదేశంలో తాను పడుతున్న ఇబ్బందులను బాధితురాలు తెలిపింది. బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం కువైట్‌కు వెళ్లిన ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది 'నన్ను చాలా ఇబ్బందులు పెడుతున్నారు.. కాపాడండి' అంటూ వీడియోలో వాపోయింది. చాలీచాలని జీతాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవుల కష్టాల కడలి నుంచి గట్టెక్కడానికి ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారు. ఇబ్బందుల్లో ఉన్నామంటూ బాధితులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. తాజాగా కోనసీమ జిల్లాకు చెందిన మహిళ వీడియో అందరినీ కదిలిస్తోంది. బతుకుదెరువునకు కువైట్ వెళ్లిన ఓ మహిళకు అగచాట్లు తప్పలేదు. తనను ఓ గదిలో బంధించి చిత్రహింసలు పెడుతున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన ఏజెంట్ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని తెలిపింది. తనను కువైట్ తీసుకెళ్లిన ఏజెంట్ పెట్టే బాధలు భరించలేక స్వదేశానికి రప్పించేలా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకోవాలని వేడుకుంటూ ఆ మహిళ వీడియో విడుదల చేసింది. కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు ఆరు నెలల క్రితం ఓ ఏజెంట్ ద్వారా కువైట్‌కు వెళ్లింది. అక్కడ ఇళ్లలో పని చేసేందుకు ఓ ఏజెంట్ బాధితురాలని నియమించాడు. అక్కడ ఇళ్లలో పరిమితికి మించి పనులు చెప్పడంతో బాధిత మహిళ ఆ పనులు చేయలేకపోయింది. పనిలో నుంచి తీసేసి రూ.2 లక్షలు కట్టే వరకు వదిలేది లేదని ఆ ఏజెంట్ గదిలో బంధించాడు. తన పరిస్థితిని వివరిస్తూ కాకినాడ జిల్లా ఉప్పాడలోని తన కోడలు దుర్గకు ఆ మహిళ వీడియో పంపించింది. ఈ వీడియో చూసిన వారు బంధుమిత్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత మహిళను స్వదేశానికి తీసుకు వచ్చేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళు _న్న తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు. మరికొందరేమో పని ప్రదేశంలో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉపాధి పేరుతో ఆయా దేశాలకు తీసుకెళ్లిన తర్వాత పని ఇప్పించకపోవడం, లేదా ఎవరూ చేయలేని అతికష్టమైన పనులను అప్పగిస్తూ బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్న ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు కువైట్, మస్కట్, సౌదీ వెళ్లి అక్కడ మోసపోయి.. దేశం కాని దేశంలో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా, ఉపాధికోసం కువైట్‌కు వెళ్లి.. అక్కడ నరకయాతన అనుభవిస్తోన్న కొంతమంది బాధితులను ఏపీ ప్రభుత్వం క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చింది. అలాగే కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు అనే మహిళ కూడా పనిచేసే చోట తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను వీడియో ద్వారా వివరించింది. స్వస్థలానికి సురక్షితంగా తీసుకురావాలని వీడియోలో వేడుకుంది. కాగా, ఇటీవల తెలుగు రాష్ట్రాలకు చెందిన బాధితులు ఎడారిలో తమ కష్టాలను వివరిస్తూ రక్షించాలని వేడుకున్న ఘటనలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.

# భీమిలి బీచ్‌లో అక్రమంగా నిర్మాణాలు

- హైకోర్టు ఆదేశాలతో జీఎంసీ అధికారుల సర్వే

**విశాఖపట్నం, ఫిబ్రవరి8 (నినాదం న్యూస్) :** సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధంగా భీమిలి బీచ్‌లో నిర్మాణాలు చేపట్టారని హైకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీని విచారణ చేసిన కోర్టు విచారణకు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో భీమిలి బీచ్‌లో జీవీఎంసీ అధికారులు శనివారం సర్వే చేపట్టారు. సీఆర్‌జడ్, ఆర్‌డీవో, పీసీబీ, మున్సిపల్ అధికారులు సర్వేలో పాల్గొన్నారు. విశాఖ జిల్లా భీమిలి తీర ప్రాంతంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జడ్) పరిధి ఎంతో సర్వే చేయాలని, అక్రమ నిర్మాణాలుంటే కూల్చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంపై వారంలో నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. విశాఖ జిల్లాలో సీఆర్‌జడ్ పరిధిని తేల్చి, అందులో అక్రమ నిర్మాణాలను కూల్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక శాఖ అధికారులు మరొక శాఖపై బాధ్యతను నెట్టుకుంటూ అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఇకనైనా మేల్కొనాలని ఘాటుగా వ్యాఖ్యానించింది. సీఆర్‌జడ్ పరిధిని తేల్చడానికి ఇబ్బందేంటని సూటిగా ప్రశ్నించింది. ఏపీ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఏపీసీజడ్‌ఎంఏ), జీవీఎంసీ కమిషనర్, విశాఖ జిల్లా కలెక్టర్‌తో కమిటీని ఏర్పాటు చేసింది.నిబద్ధత గల అధికారుల బృందంతో సర్వే చేయించాలని కమిటీకి స్పష్టం చేసింది. ప్రస్తుతం సర్వేను భీమిలికి పరిమితం చేస్తున్నామని, తర్వాత భీమిలి నుంచి విశాఖలోని ఆర్‌కే బీచ్ వరకు సర్వే చేయిస్తామని తేల్చి చెప్పింది. నివేదిక ఇవ్వడంలో విఫలమైతే తదుపరి విచారణకు హాజరుకావాలని కమిటీ సభ్యులను ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. భీమిలి బీచ్ వద్ద సముద్రానికి అతి సమీపంలో సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధంగా వైకాపా మాజీ నేత విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి కాంక్రీట్ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని జనసేన కార్పొరేటర్ పీఎల్‌వీఎన్ మూర్తి యాదవ్ గతంలో హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. భీమునిపట్నం (భీమిలి) సీఆర్‌జడ్ జోన్ పరిధిలో శాశ్వత రెస్టోబార్ల ఏర్పాటుతో తాబేళ్ల ఉనికికి ప్రమాదం పొంచి ఉందంటూ గ్రామాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షుడు గంటా నూకరాజు మరో పిల్ వేశారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన హైకోర్టు.. సీఆర్‌జడ్ పరిధి నిర్ణయించి, అక్రమ నిర్మాణాలు ఉంటే కూల్చివేయాలని ఆదేశించింది.

# భీష్మ ఏకాదశితో ఆలయాల్లో విష్ణు సహస్రనామ పారాయణం



**విజయవాడ, ఫిబ్రవరి8 (నినాదం న్యూస్) :** భీష్మ ఏకాదశి పర్వదినాన పలు ఆలయా ల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే విష్ణు సహస్రపారాయణాలు చేపట్టారు. ఉదయం నుంచే వైష్ణవాల యాల్లో రద్దీ కనిపించింది. ప్రసిద్ధ ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తణుకులో కొలువైన భూదేవి శ్రీదేవి సమేత శ్రీ కేశవ స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి పురాణ కాలం నాటి చరిత్ర ఉంది. త్రిలోక సంచారి అయిన నారదుడు భూలోకంలో సంచారం చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు స్వామివారిని ప్రతిష్ఠించినట్లు పురాణ కథనం. ఇంతటి విశిష్టత కలిగిన స్వామి వారిని భీష్మ ఏకాదశి పర్వదినాన దర్శించుకుంటే సర్వ శుభాలు జరుగుతాయని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం పాలకవర్గం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, హైదరాబాద్ వెంటకేశ్వర స్వామి ఆలయాల్లో రద్దీ కనిపించింది.

## ఏపీ ప్రభుత్వం మరో నిర్ణయం

- మహానాడు రోడ్డు పేరును యథాయధంగా కొనసాగించాలని నిర్ణయం

**అమరావతి, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్) :** మహానాడు రోడ్డు పేరును యథాతధంగా ఉంచాలంటూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవినేని అవినాష్ ప్రోద్బలంతో మహానాడు రోడ్డు పేరును దేవినేని రాజశేఖర్ రెడ్డి పేరుగా మార్చారు. మహానాడు పేరు కొనసాగించాలంటూ స్థానికుల నుంచి పెద్దఎత్తులో విజ్ఞప్తులు ప్రభుత్వానికి వచ్చాయి. స్థానికుల విజ్ఞప్తితో పాటు రోడ్డు చరిత్రను వివరిస్తూ మున్సిపల్ కమిషనర్‌కు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించి రికార్డును పరిశీలించి, సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ నివేదించారు. కౌన్సిల్ తీర్మానం వివాదాస్పదంగా ఉండటంతో ఆ తీర్మానాన్ని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## శాసన మండలి ఎన్నిక నుంచి పారిపోయిన వైసీపీ

- ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవీ రెడ్డి

**అమరావతి, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్) :** రాష్ట్రంలో జరుగుతున్న శాసన మండలి ఎన్నికల బరి నుంచి వైసీపీ ఎందుకు తప్పుకుందో సమాధానం చెప్పాలని ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవీ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా గుంటూరు జిల్లా మాచర్ల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం వైసీపీ ఈవీఎంలపై ఆరోపణలు చేసిందని, ఇప్పుడు శాసనసమండలి ఎన్నికలు బ్యాలట్ పేపర్లో జరుగుతాయని, కనుక వైసీపీ తాను చేసిన ఆరోపణలు నిరూపించుకునేందుకు ఇది చక్కటి అవకాశం కదా అని అన్నారు. కానీ, ఇప్పుడు ఎన్నికల బరి నుంచి తప్పుకోవడంతో వారు చేసిన ఆరోపణలు నిరాధారమైనవిగా రుజువైందని చెప్పారు. రాష్ట్రాన్ని జగన్ ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం 9 నెలల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని ఆర్థిక సమస్యల దృష్ట్యా ఇచ్చిన హామీలు అమలులో కాస్త ఆలస్యం కావొచ్చు గానీ అమలు చేయబోమని చెప్పడం లేదని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని ఏదో తెలియని గందరగోళంలో ప్రజలు బతికారని, నేడు సగర్వంగా రాష్ట్ర నడిబొడ్డున ఉన్న అమరావతి రాజధాని అని ప్రజలు తలెత్తుకు తిరిగేలా చేశామని చెప్పారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా రెచ్చగొట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని జీవీ రెడ్డి ఆరోపించారు. కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించుకోవాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. సమావేశంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఢిల్లీ విజయంతో ఏపీలో బీజేపీ సంబురాలు

- జైలుపార్టీకి చరమగీతం పాడారన్న శ్రీనివాసవర్మ

**అమరావతి, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్) :** దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించడంతో ఏపీలోని పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. 27 ఏళ్ల తర్వాత దిల్లీ పీఠం కైవసం చేసుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. 'దిల్లీ గడ్డ భాజపా అడ్డా' అంటూ నినాదాలు చేశారు. విజయవాడలోని భాజపా కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు. సామాన్యుల పార్టీగా ప్రారంభమై.. అవినీతి ఊబిలో కూరుకుపోయిన ఆప్ పార్టీకి అన్ని వర్గాల ఓటర్లు గుణపాఠం చెప్పారని అన్నారు. అవినీతి, కుంభకోణాలు, వారసత్వ, జైలు పార్టీలకు దిల్లీ ప్రజలు చరమగీతం పాడారని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమలం జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేసిన అందరినీ 'ఎక్స్' వేదికగా ఆయన అభినందించారు. లక్ష్య సాధనలో అఖండ విజయం సాధించిన విజేతలకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. దిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం ప్రజలకే చెందుతుందని ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ప్రజలంతా నిబద్ధతతో శ్రమించి భాజపాను గెలిపించారని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. సుపరిపాలన, మౌలిక వసతుల కల్పన, కాలుష్య రహిత యమునను ప్రజలంతా ఆశించారని, పేదలకు ఇళ్లు, శుభ్రమైన తాగునీటి వసతులను కోరుకున్నారని అన్నారు. కులమతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలంతా భాజపాపై తిరుగులేని విశ్వాసం ఉంచారని తెలిపారు. దిల్లీ ప్రజలు, భాజపా కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## 10న చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం

- విజన్ డాక్యుమెంట్ తదితర అంశాలపై చర్చ

**అమరావతి, ఫిబ్రవరి8 (నినాదం న్యూస్) :** ఏపీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరుగనున్నది. 229, 230 వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా గత ఏడాది అక్టోబరు 17 తేదీన ఎస్ఎల్ బీసీ సమావేశం జరిగింది. ఎల్లుండి జరగబోయే సమావేశంలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు, పీ4 విధానం అమలు అంశాలపై ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై సమీక్ష, 228 వ బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, యాక్షన్ టేకెన్ రిపోర్టు పైన ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. టిడ్కో ఇళ్లు, డ్వాక్రా రుణాలు, ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, పీఎం స్వానిధి లాంటి కేంద్ర పథకాలపైనా సమీక్షించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్వర్క్ డిజిటల్ జిల్లాల అంశంపైనా ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర శాఖల మంత్రులు.. ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

## ఢిల్లీ ఫలితాలు అవినీతి నేతలకు కనువిప్పు

- ప్రచారంలో పాల్గొన్న చంద్రబాబుకు సత్యకుమార్ అభినందనలు

**అమరావతి, ఫిబ్రవరి8 (నినాదం న్యూస్) :** దేశ రాజధాని ఢిల్లీలో కమలం వికసించింది.. బీజేపీ తిరుగులేని విజయాన్ని అందుకోవడంతో ఎన్నికల ప్రచారంలో కీలకంగా వ్యవహరించినవారికి, ప్రచారంలో పాల్గొన్నవారికి ఆ పార్టీ నేతలు ధన్యవాదాలు తెలుపుతున్నారు .. ఢిల్లీలో బీజేపీ విజయంపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.. ప్రధాని నరేంద్ర మోడీ పట్ల ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనంగా అభివర్ణించారు.. ఎన్నికల్లో ప్రచారం చేసి ఈ విజయంలో ముఖ్య పాత్ర పోషించిన ఏపీ సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీ ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్‌తో సహా ఆప్ పార్టీ ముఖ్యనాయకుల్ని ఓడించి ప్రజాధనాన్ని దోచుకునే వారిని క్షమించబోమని ఢిల్లీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు.. అభివృద్ధి, సంక్షేమానికి అందలం ఎక్కించి, అవినీతి, అబద్ధాలకు ఢిల్లీ ప్రజలు గుణపాఠం నేర్పారన్నారు.. ఇక, కాంగ్రెస్ సమాధిపై ఢిల్లీ ప్రజలు మరో రాయిని పేర్చారు అంటూ ఎద్దేవా చేశారు సత్యకుమార్.. బీజేపీకి పట్టం కట్టి దేశ రాజధానిని ఒక వికసిత్ ఢిల్లీగా తీర్చి దిద్దడానికి బాటలు వేసుకున్నారు.. ఢిల్లీ ప్రజలకు, కార్యకర్తలకు, ముఖ్యంగా ఈ సారి బీజేపీని ఆదరించిన దక్షిణ రాష్ట్రాల ప్రజలకు ధన్యవాదాలు.. గెలుపొందిన వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు చంద్రబాబుకు కూడా ఆయన అభినందనలు తెలిపారు.

నినాదం

ఆదివారం, తెలంగాణ
09 ఫిబ్రవరి 2025
www.ninadam.co.in

# మర్కోడు -రేగళ్ల రోడ్డు మార్గానికి మోక్షమెన్నడో.?

- మినీ మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ప్రయాణికులకు ఇబ్బందులు
- గుట్ట బాటలపై ప్రయాణించలేక ప్రజల ఇబ్బందులు
- అనుమతులు లేవని రోడ్డు మార్గాన్ని నిలిపివేసిన అటవీశాఖ
- ఇకనైనా పినపాక శాసనసభ్యులు ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజల వేడుకోలు



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 8 నినాదం న్యూస్:** అటవీశాఖ అనుమతులు లేక 22 ఏళ్లుగా మర్కోడు-రేగళ్ల రోడ్డు నిలిచిపోవడంతో ఆ రహదారి రాత మారడం లేదు రహదారి లేక దశాబ్దాలుగా అక్కడి ప్రజల గోస వెళ్లబోస్తున్నారు అయినవారి వేదన అరణ్య రోదనగా మిగులుతుంది అటవీ శాఖ అధికారుల కేసులతో 22 సంవత్సరాలుగా ఆ రహదారికి మోక్షం లభించడం లేదు ప్రతి ఎన్నికల ముందు రోడ్డు పూర్తి చేస్తామని నేతలు చెబుతున్న మాటలు నీటి మూటలు గాని మిగిలిపోతున్నాయి రోడ్డుకు అటవీ కష్టాలు వచ్చి పడ్డాయి ఇటువైపు రోడ్డుకు అటువైపు రోడ్డుకు మధ్యన అటవీ ప్రాంతం ఉంది ఆ రెండు రోడ్డును కలపాలంటే ఆ అటవీ ప్రాంతం నుంచి రోడ్డు వేయాలి. ఇందుకు అటవీశాఖ అనుమతి ఇవ్వడం లేదు. దీంతో రాకపోకలకు ప్రయాణికులకు ఇబ్బంది ఏర్పడుతున్నది ఆళ్లపల్లి మండలంలోని మర్కోడు-రేగళ్ల మధ్య దూరం అటవీ మార్గం 14 కిలోమీటర్లు ఉంటుంది ఇదంతా అటవీ శాఖ పరిధిలో ఉంది ఇందులో నుంచి రోడ్డు వేసేందుకు అటవీశాఖ అనుమతి ఇవ్వడం లేదు ఈ రోడ్డు నిర్మిస్తే.. ఆళ్లపల్లి గుండాల మండల ప్రజలు మణుగూరు పినపాక నియోజకవర్గం వెళ్లేందుకు దగ్గర దారి 45 కిలోమీటర్లు అవుతుంది ప్రస్తుతానికి అడవి మార్గం మీద ఈ రోడ్డు లేక పోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు వర్ణాతీతం కరకగూడెం మణుగూరు వెళ్లాలంటే అడవి మార్గం పట్టాల్సిందే లేకపోతే గమ్యం చేరలేకపోతున్నారు మండల కేంద్రం నుంచికొత్తగూడెం మీదుగా మణుగూరు వెళ్లాల్సి వస్తుంది ఇలా దూర భారం కాస్త ఎక్కువ అయిపోతుంది 120 కిలోమీటర్లు అవుతున్నది ఓపిక ఉండి తప్పదనుకున్న వాళ్లు మాత్రం అడవి నుంచి కాలిబాట మీదుగా రాకపోకలు ప్రయాణికులు సాగిస్తున్నారు

**కొత్తవారికి మరో సమస్య ఆన్లైన్ రూట్ మ్యాప్‌తో ఇబ్బందులు**

మర్కోడు- రేగళ్ల రోడ్డు లేకపోయినా ఆన్లైన్ రూటు (లోకేషన్ )మ్యాప్ లో మాత్రం రోడ్డు ఉన్నట్టు చూపిస్తుండడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇల్లందు, మహబూబాద్, వరంగల్, నుంచి కరకగూడెం, పినపాక మేడారం వెళ్లాలనుకునే వారికి ఈ రేగళ్ల దారి మార్గం దగ్గర దారి అవుతుంది గూగుల్ మ్యాప్ కూడా ఈ రహదారి మార్గాన్ని చూపిస్తున్నది దీంతో అక్కడి నుంచి ఇల్లందు మహబూబాద్ వరంగల్ వచ్చేవారు మర్కోడు వరకు చేరుకొని అక్కడే ఆగిపోతున్నారు ఇక్కడి నుంచి అంత అటవీ ప్రాంతమే అడవి మార్గం కాలిబాట అని ఈ విషయం తెలుసుకొని ఉసురు మంటూ వెనుదిరిగి కొత్తగూడెం మీదుగా మణుగూరు వైపు వెళ్తున్నారు ఇటీవలే పినపాక మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మర్కోడు-రేగళ్ల రోడ్డు మార్గంలో కల్వర్టులు గుట్ట మార్గంపై సీసీ రోడ్డుకు 3.50 లక్షలతో పనులకు శంకుస్థాపన చేశారు ఐతే ఆయా పనులకు సైతం అటవీశాఖ అనుమతులు లేకపోవడంతో రహదారి మార్గం నిలిచిపోయింది. ఇకనైనా తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం హయాంలో ఈ రహదారికి ఎన్నడు మోక్షం కలగనుందో వేచి చూడాల్సిందే. అసలే ఇప్పుడు మినీ మేడారం జాతర ఈనెల 12 నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం కానుంది. 15 వరకు 4 రోజులపాటు మినీ మేడారం జాతర కొనసాగుతుంది. ఆళ్లపల్లి మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క జాతరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి జాతరకు వచ్చే భక్తులకు, మినీ మేడారం జాతరకు వెళ్లే భక్తులకు అటవీ మార్గం వెళ్లాలంటే ప్రయాణికులకు తప్పని తిప్పలు స్థానిక పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవ తీసుకొని రహదారులు లేక అడవి బిడ్డలు పడుతున్న ఇబ్బందులు చూసి నిధులు మంజూరు చేయించి కనీసం అడవి మార్గానికి గ్రావెల్ రహదారి పునర్నిర్మాణం చేపట్టి మేడారం వెళ్లే భక్తులకు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా అధ్వానంగా ఉన్న రహదారిని గ్రావెల్ రహదారిగా మార్చాలని మండల ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యా వ్యవస్థ మెరుగుపడటానికి కృషి చేస్తాను

- టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజు యాదవ్



**ఖమ్మం, ఫిబ్రవరి 08(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ దయనీయమైన పరిస్థితిలో ఉందని, ఎడ్యుకేషన్ వ్యవస్థ ను మెరుగుపరచడానికి మరియు ఉపాధ్యాయుల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తానని, వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ అన్నారు అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మంజిల్లా కార్యాలయం లోజిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అధ్యక్షతన శనివారంజరిగిన విలేకరుల సమావేశం లో సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆచార్యులు పరిస్థితి బతకలేక బడిపంతులు అన్న చందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థ మంచిగుంటేనే దేశం బాగుపడుతుందన్నారు , దేశానికి ముగ్గురు ముఖ్యమని అన్నం పెట్టే రైతన్న,దేశ సరిహద్దు లలో సైనికుడు, మానవ వనరులు తయారుచేసే ఉపాధ్యాయులు ముఖ్యం అన్నారు . ప్రభుత్వ, ప్రైవేటు టీచర్ల సమస్యలు, వ్యవస్థ తెలిసిన వ్యక్తిగా వారి సమస్యల పరిష్కారానికి చట్టసభల్లో పరిష్కరించేందుకు తాను టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని చెప్పారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రివర్యులు సంగం రెడ్డి సత్యనారాయణ గారి కుమారుడైన సుందర్ రాజు యాదవ్ సామాజిక సేవా కార్యక్రమాలలో చాలా ముందు ఉంటారని, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుందర్ రాజ్ యాదవ్ ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎనిక వెంకటేశ్వరరావు, దుబ్బా కుల వెంకటేశ్వర్లు చేతుల నాగేశ్వరరావు మొరి మేకల కోటయ్య పొదిలి సతీష్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ బండార్ ప్రభాకర్ మల్లేష్ సత్తి వెంకన్న లింగరాజుతుప్పటి రవికుమార్, జూపూడి నాగార్జున చంద్రకాని రమణ తదితరులు పాల్గొన్నారు.

## కూరాకుల వెంకయ్యకు ఘన నివాళులు



**ఖమ్మం, ఫిబ్రవరి08 (నినాదం న్యూస్):** కూరాకుల వెంకయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. శనివారం రఘునాధపాలెం మండలం వివి పాలెం హై స్కూల్ నందు గతంలో కూరాకుల వెంకయ్య గారి జ్ఞాపకార్థంగా హైస్కూల్లో గ్రంథాలయం నిర్మించడం జరిగింది.. అట్టి గ్రంథాలయంలో వారి సోదరుడైన మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం వర్ధంతి కార్యక్రమంలో భాగంగా ఘనంగా నివాళులు అర్పించారు... ఈ యొక్క కార్యక్రమానికి.. హై స్కూల్ హెచ్ఎం శ్రీమన్నారాయణ మరియు ఉపాధ్యాయుని.. ఉపాధ్యాయులు ..వైర మాజీ ఏఎంసి చైర్మన్ గుమ్మ రోశయ్య ..రవీందర్ .. శ్రీనివాస్ .. మల్సూరు.. తొలుపునూరీ దానయ్య .. పరిటాల ముత్తయ్య... కూరాకుల సత్యం ... పరిటాలవెంకన్న .. కూరాకుల లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

## వైరా బస్టాండ్‌లోని రెండు గేట్లు మూసినందుకు నిరసన



**వైరా, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వెనక ఉన్న రెండు ప్రధాన గేట్ల మూసివేతను నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల నాయకులు ప్రయాణికులు నిరసన చేపట్టారు ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు గేట్లు మూసివేతను ఎత్తివేయాలని ఆర్టీసీ బస్సు స్టేషన్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపట్టిన నాటి నుంచి బస్టాండ్ కు నాలుగువైపులా రహదారులు ఉన్నాయని అలాంటి రహదారి గేట్లను మూసి వేయడం వలన మదిర రోడ్లో రింగ్ రోడ్డు సెంటర్లో ట్రాఫిక్ రద్దీ పెరిగి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే మోసివేసిన గేట్లను తొలగించాలని కోరారు నిత్యం వైరా బస్టాండ్ రద్దీతో కూడుకున్నదని దీనివల్ల ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మూసివేసిన గేట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ నగరంలోని సీతారాం నగర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓ మాట్లాడుతూ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని,రోగులతో మర్యాదగా ఉండాలని అన్నారు. ఆరోగ్య కేంద్రంలోని మందులు నిల్వను,టీకాలు నిల్వచేసే ఫ్రిడ్జ్ ను, ల్యాబ్ ను,పరిశీలించారు. ఫార్మసిస్టులు ముఖ్యంగా మందుల నిల్వను ఉండేలా చూస్తూ,టీకాలు నిల్వచేసే ఫ్రిడ్జ్ లో టెంపరేచర్ ని రోజూ రికార్డు చేయాలని అన్నారు. ఎన్సీడీ స్క్రీనింగ్, ఎం సి హెచ్,ప్రతిరోజు నిర్వహించాలని సూచించారు. వైద్యాధికారి అన్నిజాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిస్తూ అన్ని పారామీటర్స్ లో ముందుండాలని తెలియజేశారు.అదేవిధంగా స్థానిక సిబ్బంది కి పరిసరాల శుభ్రతపై,ఆసుపత్రి లో శుభ్రతపై సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నవ్య,ఫార్మసిస్టు సూపర్ వైజర్ నారాయణ,ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఉన్నారు.

## వైరా మసీదు నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**వైరా, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధి నాలుగో వార్డులో గల హజరత్ అలీ ఇబ్నెతాలీబ్ మస్జిద్( మర్కస్) కమిటిఎన్నిక ఏకగ్రీవంగా శనివారం మత పెద్దల సమక్షంలో వైరా మసీదులో ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షునిగా షేక్ రసూల్ సాహెబ్ ఉపాధ్యక్షుడిగా షేక్ మీరా (కొండా) సెక్రటరీ షేక్ గౌస్ ట్రెజరరీ షేక్ అబ్దుల్ రెహమాన్ గౌరవ సలహాదారులుగా షేక్ సొందు సాహెబ్ షేక్ వలిజాన్ రిటైర్డ్ హెచ్ఎం సమాచార శాఖ సయ్యద్ ఆతావుల్లా మరో 8 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా ముస్లిం మత పెద్దలు వైరా వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ అధ్యక్షులు షేక్ సొందు సాహెబ్ వైరాకాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ అన్వర్ మసీదుకమిటి మాజీ అధ్యక్షులు షేక్ మీరా షేక్ కౌసర్ షేక్ రంజాన్ సయ్యద్ అహమద్ షేక్ యాదుల్ తదితర ముస్లీం సోదరులు కమిటీ ఎన్నికలో పాల్గొన్నారు.

## ఆటోనగర్‌లో భారీ చోరీ



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలో ఆటోనగర్‌లో భారీ చోరీ జరిగింది. ధర్మపురి హిల్స్ లోని ట్రిమ్స్ లో లెక్చరర్ గా పని చేస్తున్న ఇలియాస్ ఇంట్లో శనివారం తెల్లవారు జామున చోరి జరిగింది. ఇలియాస్ శుక్రవారం రాత్రి నైట్ ద్యూటికి వెళ్లగా అతని భార్య బంధువులను పరామర్శించేందుకు ఇంటికి తాళం వేసి వేళ్లగా ఈ చోరి జరిగింది. గుర్తు తెలియని వ్యక్తి గోడ దూకి ఇంటితాళం పగుల గొట్టి చోరికి పాల్పడ్డారు. బీరువాలోని 17 తులాల బంగారు నగలు, రూ.40 వేల నగదు చోరికి పాల్పడ్డారు. అగంతకుడు ఇంటిలో ప్రవేశం సంబంధించిన చిత్రాలు సిసి టివిలో రికార్డయ్యాయి. బాధితుడు శనివారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి రాగా చోరి విషయం వెలుగు చూసింది. దీంతో ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్‌లో బాధితుడు పిర్యాదు చేశారు.

## తైక్వాండో నేషనల్ జాతీయ క్రీడల్లో హర్ష ప్రదకు సిల్వర్ మెడల్



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** తెలంగాణకు 38వ జాతీయ క్రీడల్లో తొలి రజత పతకం లభించింది. డెహ్రాడూన్ లో జరుగుతున్న ఈ పోటీల్లో శుక్రవారం ముగిసిన తైక్వాండో 73 కిలోల కియోర్గి విభాగం ఫైనల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన గిరిజన యువతి పాయం హర్షప్రద తెలంగాణ రాష్ట్రానికి సిల్వర్ మెడల్ సాధించింది. మారుమూల గిరిజన ఏజెన్సీ ప్రాంతానికి చెందిన యువతి విజయం సాధించడంపై మండల ప్రజలు, పలువురు అభినందనలు తెలిపారు.

## రెక్కల రామక్క జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని మర్కోడు గ్రామంలోని పెద్దూరు కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క దేవుడి జాతర పోస్టర్ ను శనివారం బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు జాతర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంత్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొమరం వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేమూరి రాంబాబు, నడిమిగూడెం మాజీ సర్పంచ్ నరసింహారావు, కొమరం రాంబాబు, సతీష్, ఆదాం, వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బీష్మ ఏకాదశి ఉత్సవాలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి పురస్కరించుకొని అర్సపల్లిలోని మత్స్యశాఖ ఎఫ్ డిఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శనివారం భీష్మ ఏకాదశి ఉత్సవాన్ని గంగ పుత్రులు నిజామాబాద్ జిల్లాలోని వివిధ గ్రామాల మండలాల అధ్యక్షులు కార్యదర్శులు గంగపుత్రులు జిల్లా స్థాయిలో ఈ భీష్మ ఏకాదశి ఉత్సవం సందర్భంగా బీష్ముని చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమోంల విశిష్ట అతిథిగా మన జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయులు, ఎఫ్ డి ఓ జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తుంగిని సాయిలు, లీగల్ అడ్వైజర్ రవి , ప్రధాన కార్యదర్శి బాలగంగాధర్, ఉపాధ్యక్షులు మీసాల రవి, ప్రచార కార్యదర్శులు శ్రీనివాస్ కుమార్, డాక్టర్ మంగల్పాటి లింగం, గౌరవ అధ్యక్షులు కమ్మర్పల్లి బాలన్న, పల్లికొండ నరసన్న, ముఖ్య సలహాదారులు రెంజల్ ప్రెసిడెంట్ శంకర్, రమడోల్ల పోతన్న, ప్రమోటర్ సురకత్తుల పెద్దన్న, డీసీసీబీ డైరెక్టర్ ఆనంద్, సంయుక్త కార్యదర్శి మద్ది రాజు, నవీపేట మండల ప్రెసిడెంట్ చెట్టుకింద నారాయణ, వివిధ గ్రామాల నుండి వచ్చిన గంగపుత్ర సంఘాలు పాల్గొన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపుతో వైరాలో సంబరాలు



**వైరా, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** వైరా నియోజకవర్గ కేంద్రంలో ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించడం పట్ల బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని చూసి ఢిల్లీలో బిజెపి పార్టీకి అధికారం అప్పగించారని అన్నారు పలు కుంభకోణాల్లో అవినీతికి పాల్పడ్డ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు విజయోత్సవ సంబరాలు సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైరా పట్టణ అధ్యక్షులు అనుబోతు వెంకటకృష్ణ గోపాలకృష్ణ సంపసాల వరదరాజు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు వివాహ ఆహ్వానం



**చేవెళ్ల, ఫిబ్రవరి 08(నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం మోత్కుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కే.ఆర్ రాంచందర్ కూతురు వివాహం ఈ నెల 14 నిశ్చయించబడింది. ఈ శుభసందర్భాన్ని పురస్కరించుకొని కే.ఆర్ రాంచందర్ ఈరోజు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నివాసానికి చేరుకుని వివాహ ఆహ్వాన శుభలేఖను అందజేసి ఆహ్వానం తెలిపారు. అనంతరం వారికి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శ్రీధర్, సన్నీ కార్తీక్,శేఖర్ లున్నారు.

## ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండాలి





- రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పామేన జ్యోతి భీమ్ భరత్

**చేవెళ్ల, ఫిబ్రవరి 08 (నినాదం న్యూస్):** మహిళలంతా ప్రజా సంక్షేమ ప్రజా పాలన ప్రభుత్వానికి అండగా ఉండాలని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీంభరత్ అన్నారు. శనివారం రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ఆదేశాల మేరకు జిల్లా స్థాయి నియోజకవర్గాల మహిళ కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి లక్ష్మమ్మ హాజరై మాట్లాడుతూ నూతనంగా నియమితులైన వారు నియోజకవర్గాలలోని మండలాలలో కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆమె సూచించారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆమె కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న పలువురు మహిళా నాయకురాళ్లకు ఆర్డర్ కాపీలు అందజేశారు. కార్యక్రమంలో చేవెళ్ల, మహేశ్వరం, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల అధ్యక్షురాళ్లు రమ్యశ్రీ, సమత, చంద్రిక, ముంతాజ్ బేగం, కల్పన, మండల అధ్యక్షురాళ్లు, మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

## బాలాజీ ఆలయంలో అన్నపసాద వితరణ



**అల్వాల్, జనవరి 8 (నినాదం న్యూస్):** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుభ శనివారం స్వామివారికి పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ చైర్మన్ రాజ సంజయ్ గోపాల్ సెచర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం, తెలంగాణ
09 ఫిబ్రవరి 2025
www.ninadam.co.in

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం..

- హెల్త్ కార్డులపై త్వరలో సమీక్ష
- టీడబ్ల్యూజేఎఫ్ నాయకులతో మంత్రి దామోదర రాజనర్సింహ్మా

**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి7(నినాదం న్యూస్):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా తెలిపారు. హెల్త్కేర్డుల విషయంలో త్వరలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ అధికారులతో సమీక్ష చేస్తానని ప్రకటించారు. ప్రజలు, జర్నలిస్టుల ఆరోగ్యం విషయంలో రాజీపడేది లేదన్నారు. అందుకే ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచినట్టు వివరించారు. శుక్ర వారం హైదరాబాద్ బంజారాహిల్స్ లో ఉన్న మంత్రుల నివాస



సముదాయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ప్రతినిధి బృందం మంత్రిని కలిసింది. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా హెల్త్కేర్డులు సరిగ్గా పనిచేయడం లేదని మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్నా ప్రయివేటు. కార్పొరేట్ ఆసుపత్రులు పట్టించుకోవడం లేదని గుర్తుచేశారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం రూపొందిస్తున్న కొత్త ఆరోగ్య పథకాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని కోరారు. ఉద్యోగుల నుంచి వసూలు చేసే ఒక శాతం కంట్రిబ్యూషన్ను జర్నలిస్టులకు సంబంధించి ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి ఈ విషయాన్ని పరిశీలిస్తామని ఫెడరేషన్ నాయకత్వానికి హామీ ఇచ్చారు. త్వరలో ఆరోగ్యశ్రీ అధికారులతో జర్నలిస్టుల విషయమై సమీక్ష చేసి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. మంత్రిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు గుడిగ రఘు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి. విజయ, హెచ్ఐయూజే అధ్యక్షులు బి. అరుణ్కుమార్, బి. జగదీశ్వర్ పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

- రూ.1.75 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరి గుట్ట దేవమ్మ బస్తీకి చెందిన వై.రమేష్, సూరారం కాలని ఎన్టీఆర్ నగర్ కు చెందిన డి.సునంద ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సదరుకుటుంబానికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద దరఖాస్తు చేయించి రూ.1.75 లక్షలు మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో భరోసానిస్తుందని అర్హులైన వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, 126 డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, 130 డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, వార్డు సభ్యురాలు ఇంద్రా రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ మాజీ సర్పంచ్ షామీర్పేట్ నర్సింగ్ రావు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పాల్గొని స్వామి వారి పూజలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, అంజాద్, రామ్ గోపాల్ రెడ్డి, పి మల్లేష్, ప్రకాష్, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎనుగుల సత్తి రెడ్డి స్వగృహంలో నిర్వహించిన సత్యనారాయణవ్రతం సందర్భంగా కొలను హనుమంత రెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారీ, కొలన్ జీవన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అంజాద్, లక్ష్మ రెడ్డి, నరేందర్ రెడ్డి, వేణు గౌడ్ పాల్గొన్నారు.

**వివాహ వేడుకలకు హాజరైన కొలను హనుమంత రెడ్డి..**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరవింద్ నాయుడు కోడలి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులు ఆశీర్వదించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజాద్, నరేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, వేణు గౌడ్ పాల్గొన్నారు.

## అమృతాలయం దేవాలయం ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుంది

- ఎమ్మెల్యే వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద చింతల్లోని అమృతాలయం వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “అమృతాలయం దేవాలయం మన ప్రాంతానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ వార్షికోత్సవం ద్వారా ప్రజలలో ఐక్యత, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకటేశ్వరరావు, మీసాల నరసింహ, బాపు యాదగిరి, సంజీవరెడ్డి, ఆంజనేయులు చారి, కిషోర్ చారి, బొడ్డు రవి, బాలయ్య, వనం శ్రీనివాస్, అజయ్, శ్రీనాథ్, వెంకటేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన దీక్ష



**అల్వాల్, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 11 గంటలకు ఆనంద్ బాగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నిర్మాత టి.రాజు పాల్గొన్నారు, తదనంతరం మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణన సర్వే తప్పుల తడక గాఉందని బిసి వర్గాలను తక్కువ చేసి చూపారని ఆరోపించారు. బీసీలు అధిక జనాభా కలిగి ఉండి సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలన్నీటిలో వివక్షకు నిర్లక్ష్యానికి గురైన బీసీలందరూ సంఘటితమై రాజ్యాధికారంలో న్యాయమైన వాటా సాధించేందుకు పాలకులపై సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కామల్ల ఐలన్న అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక సంఖ్యలో బీసీ జనాభా ఉన్నప్పటికీ అడుగడుగునా అన్యాయం జరుగుతుందని విద్య ఉపాధి రాజకీయ తదితర రంగాల్లో ఎదగ లేకపోతున్నామన్నారు లెక్కించాల్సింది బీసీలను కాదని ఓసీలనని ఓసి జనాభా ఎంత ఉంటే రిజర్వేషన్లు అంత కల్పిస్తామని అన్నారు కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జీనుకుంట్ల రమేష్ గౌడ్, కార్యదర్శిలు చేకూరి రామ్మోహన్, కాసర్ల నాగరాజు, ఉడుత నవీన్, జోగు శ్రీనివాస్, బి దశరథ్, సిహెచ్ వెంకటయ్య, పిట్టల భాస్కర్ భాగ్యలక్ష్మి, పేపర్ శ్రీను, సంతోష్ కుమార్, కుమ్మరి రాజు, బాలచందర్ గౌడ్, పి సత్యనారాయణ ,రజక సంపత్, రజక సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మూడు గంటలకు బీ.సీ కులాల ఐక్యవేదిక నాయకులు వి.కే మహేష్, దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరవింపజేశారు.

## ఢిల్లీలో బిజెపి గెలుపుతో బిజెపి సంబురాలు



**కొడంగల్, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్):** ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి విజయం సాధించడంతో కొడంగల్ లో భాజపా శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. పట్టణంలోని పున్నంచంద్ లాహోటి గృహంలో మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం టపాకాయలు కాల్చుతూ విజయోత్సవ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు.అనంతరం పున్నంచంద్ మాట్లాడుతూ దేశమంతటా మోదీ నాయకత్వాన్ని కోరుతున్నారనీ అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గ పరిధిలో తమ పార్టీ అభ్యర్థులు బరిలో దిగుతున్నారనీ, గట్టిపోటీ ఇవ్వబోతున్నారనీ ధీమా వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో భాజపా నాయకులు మురళీధర్ రెడ్డి, బోయిని మొగులప్ప, చంద్రన్న,తలారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు





- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు
- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

**మేడ్చల్ ప్రతినిధి,ఫిబ్రవరి8(నినాదం న్యూస్):** త్వరలో ప్రారంభం కానున్న కీసరగుట్ట బ్రహ్మోత్సావాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు మరియు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయాల్సిన బందోబస్తు ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ, వైద్యం, రోడ్లు భవనాలు, మునిసిపల్, దేవాదాయ శాఖల నుండి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సావాల సమయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండడం వల్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, విఐపీలతో పాటు సాధారణ భక్తులకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మహిళా భక్తులు, పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యబృందం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల సౌకర్యార్థం డాక్టర్ల బృందంతో పాటు అంబులెన్సును, బీపీ షుగర్ వంటి వాటితో పాటు ఇతర అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. సురక్షితమైన తాగునీరుతో పాటు వేసవి తాపానికి కొందరు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది కాబట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్లు విస్తృతంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుధ్య ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని, మహిళల కోసం ప్రత్యేకంగా మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కీసర బ్రహ్మోత్సవాలు జరిగే ప్రాంతంలో మద్యపానం మరియు అమ్మకం రెండిటి నిషేధాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయాలని, గుట్ట ప్రాంతంలో ప్రాణాంతకమైన పాములు సంచరించే అవకాశం ఉంది కాబట్టి పాములు పట్టే వాళ్లను ఆలయ సమీపంలోని చెరువు వద్ద కొందరు భక్తులు ప్రమాదవశాత్తు చెరువులో పడే అవకాశం ఉంది కాబట్టి గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని సూచించారు. ట్రాఫిక్ అధికారులు భారీ సంఖ్యలో వచ్చే వివిధ రకాల వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ చేయడానికి ఏర్పాట్లు చేయాలని, తగిన సంఖ్యలో బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, డ్రంకెన్ డ్రైవింగ్ టెస్టులు నిర్వహించాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో అన్ని వైపులా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, కమాండ్ కంట్రోల్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ఉండాలని, మహిళా భక్తుల రక్షణ కోసం షీ టీం బృందాలు కూడా విధుల్లో ఉండాలని పేర్కొన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ సేఫ్టీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే లైట్ల వైరింగ్ వ్యవస్థ వల్ల విద్యుత్ షాక్ వంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీసంఖ్యలో భక్తులు దైవదర్శనం కోసం వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి డిసిపి పివి పద్మజ, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి, డిసిపి అడ్మిన్ ఇందిర, డిసిపి ఎస్ఓటి రమణారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ మల్లారెడ్డి, డిసిపి శ్యామ్, డీసీపీ సైబర్ క్రైమ్స్ నాగలక్ష్మి, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్ మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆదినారాయణ స్వామికి ప్రత్యేకపూజలు





**జిన్నారం/పటాన్చెరు, ఫిబ్రవరి 08 (నినాదం న్యూస్):** జిన్నారం మండలం కొడకంచి జాతర ఉత్సవాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వడ్డే కృష్ణ, ట్రస్టీ ఫౌండర్ రామోజీరావు మైనంపల్లి హనుమంతరావు కు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం గ్రామ వీధుల్లో నిర్వహించిన స్వామివారి దివ్య రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ వళ్ళనే ఈ భగవంతుని దర్శనం చాలా సంతోషం అన్నారు. మాన్వితమైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామి వారి ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు కొడకంచికి రావడం ఆనందదాయకమన్నారు. స్వామివారి కృపాకటాక్షాలతో రాష్ట్రంలో ప్రజా పాలన సుభిక్షంగా సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో టి.పిసిసి సభ్యులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి , చంద్రారెడ్డి, రాజు గౌడ్ , ప్రతాపరెడ్డి, నర్సింగరావు, మాజీ పెంట గౌడ్, కార్మిక నాయకుల వరప్రసాద్ రెడ్డి , రవీందర్, మాజీ ఉపసర్పంచ్ అభిలాష్ గౌడ్ , హరి శంకర్, దిగంబర్ , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం

**కొడంగల్, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** కొడంగల్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు నిర్వహించారు.మొదటగా సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఓం పూజ, విద్యార్థుల తల్లిదండ్రుల పాదపూజ విద్యార్థులు చేశారు. పదవ తరగతి విద్యార్థులు తమ తల్లిదండ్రుల పాదాలకు నమస్కారాలు చేసి గురువులు, తల్లిదండ్రుల ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని, ఎల్లవేళలా వారిని గౌరవించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తల్లిదండ్రులు జన్మనిచ్చి, బిడ్డను కంటికి రెప్పలా కాపాడుకుంటూ విద్యాబుద్ధులు నేర్పేందుకు గురువుల చెంతకు పంపుతారనీ, గురువుల సమక్షంలో తరగతి గది నాలుగు గోడల మధ్యలో విద్యార్థి భవిష్యత్ నిర్మించబడుతుందనీ, సమాజం గురించి తెలుసుకోవడం జరుగుతుందనీ అనంతరం ప్రయోజకుడై తల్లిదండ్రులు గురువులు జన్మప్రదేశానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు.

**విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గొప్పవారిగా ఎదగాలి ఎంఈఓ రాంరెడ్డి**

ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏంఈఓ రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పదేళ్ల పాటు చదువుకున్న చదువు




ఇక్కడితో ఆపేయరాదనీ, ఇంటర్మీడియట్లో మంచి సబ్జెక్టును ఎంచుకుని తమ లక్ష్యం చేరుకునే దిశగా పట్టుదలతో చదవాలని సూచించారు. విద్యతోనే మనిషి మనీషీ గా ఎదుగుతుదానికి, విద్యతోనే మనిషికి గౌరవం, ఉద్యోగం లభిస్తాయని అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించాలని,ప్రయోజకులవ్వాలని అన్నారు. ఈ ప్రాంతం పేరు ఎల్లలు దాటి వినిపింప చేయగల సత్తా విద్యార్థుల్లో దాగి ఉందని, జ్ఞానం ఏ ఒక్కరి సొత్తు కాదని, గుర్తుచేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అదనపు ప్రిన్సిపాల్ కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో వెంకయ్య గౌడ్

**చేవెళ్ల, ఫిబ్రవరి 08(నినాదం న్యూస్):** గ్రామపంచాయతీ, ఎంపీటీసీల ఎన్నికల నేపథ్యంలో శంకర్పల్లి మండల పరిధిలోని గోపులారం, పిల్లిగుండ్ల, దొంతాన్ పల్లి, మహారాజ్ పేట్ గ్రామాలలో గల పోలింగ్ కేంద్రాలను శనివారం మండల అభివృద్ధి అధికారి వెంకయ్య గౌడ్ పరిశీలించారు. అనంతరం పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను ఎంపీడీవో తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## శివనామస్మరణతో బాధలు తొలగి శాంతి కలుగుతుంది

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్






**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 8 నినాదం న్యూస్):** రాజీవ్ గాంధీ నగర్ నల్లగుట్ట పై వెలచిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం 24వ ద్వాదశ జ్యోతిర్లింగాల శివ పూజ మహోత్సవం పోస్టర్ను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ ఏడులాగానే ఈ ఏడాది కూడా శివ పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి సంవత్సరం వేలాదిమంది భక్తులు ఈ మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించుకుంటారని శివనామస్మరణతో బాధలు తొలగి శాంతి చేకూరుతుందని ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దుదిమెట్ల సోమేష్ యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజీవరెడ్డి,పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు విజయరామరెడ్డి, రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, పోలె శ్రీకాంత్,నాయకులు ముకుందం,పిట్ల మల్లేష్,ఇమ్రాన్ బేగ్, నారాయణ, బద్రి,నాగభూషణం,అసిఫ్,జునైద్ మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ నాయకులు-సభ్యులు, శివ స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం



**మహేశ్వరం, ఫిబ్రవరి 8 నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. మండలంలోని సాలార్ పూర్ గ్రామంలో ఉమ్మడి సాయిలు, నార్లకుంట తండా, వంకరాయి తండాలలో ఇస్లావత్ కేస్లి, ఆంగోత్ అఖిల, శంకర్, సోమ్లా, బిచాని, దేవ్ సింగ్, భాస్కర్ కుటుంబాలను పరామర్శించారు. వాసుదేవపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నారం గ్రామాలో శుక్రవారం సాయంత్రం శివ మరణించడం జరిగింది. శివ కుటుంబ సభ్యులను పరామర్శించి శివ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చల్లపల్లి గ్రామపంచాయతీలో మంగళపల్లి యాదయ్య, ఏదుల పెంటయ్య, రేవల్లి సాలమ్మ, గనుగుమర్ల గ్రామంలో నేనావత్ రవి, కడ్తాల్ మండల కేంద్రంలో వరికుప్పలు బాలయ్య కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఇవాళ మండలంలో ఒక్కరోజే 15 కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున 15 కుటుంబాలకు 75000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్ ప్రియా రమేష్ సాయిలు మాజీ సర్పంచులు హరిచంద్ నాయక్, పూజా దేవా, నరేందర్ నాయక్, కృష్ణయ్య నాయకులు, రామచందర్ బాబా జంగయ్య రమేష్ శ్రీను గోపాల్ రమేష్ భాస్కర్ రమేష్ రాజు మల్లేష్ శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి8(నినాదం న్యూస్):** మల్కాజిగిరి డివిజన్, బాల సరస్వతి నగర్ కాలనీ కి చెందిన శరన్ ఎవెలిన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన 2 లక్షలరూపాయల విలువైన ఎల్ఓసి పత్రాన్ని శనివారం శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సంక్షేమ సహాయనిది పేదలు అనారోగ్యానికి గురైన సమయంలో వారికి ఆపన్న హస్తంలాఉపయోగపడుతుందని అన్నారు.నిరుపేదల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారి సంక్షేమానికి పాటుపడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకన్న, నీలం సతీష్, తుపాకుల జనార్ధన్, ఉపేందర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్లకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పిస్తా

- పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్)** : రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు ఆరోగ్య ఉద్యోగ భద్రత ప్రభుత్వం నుండి వచ్చే విధంగా వారికి భరోసా కల్పిస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.. శనివారం బోధన్ పట్టణంలో పట్టభద్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.. బోధన్ పర్యటనకు విచ్చేసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో 500 మంది యువతతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు.. భారీ క్రేన్ సహాయంతో గజమాలవేసి ఘనంగా సన్మానించారు.. అనంతరం బోధన్ పట్టణంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని దేశం మొత్తం ఎన్నికల వైపే చూస్తుందని ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిస్తే ఆ ప్రభావం ఎన్నికల్లో సులువు అవుతుందని వెల్లడించాడు... విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనకు కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకముంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినందుకు ఏఐసీసీ పెద్దలకు రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటానని.. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను భారీ మెజారిటీతో గెలిచి ఎమ్మెల్సీ సీటు బహుమతిగా ఇస్తానని పేర్కొన్నారు.. రాజకీయాల్లో నూతన ఉరవడి సృష్టించేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు. ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు.. తనను కార్పొరేట్ శక్తులు అని తన ప్రత్యర్ధులు విష ప్రచారం చేస్తున్నారని.. ఈ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.. ఒక సామాన్యమైన నిరుపేద వ్యవసాయ కుటుంబంలో పుట్టి ఒక సైకిల్ పైన చిన్న ట్యుటోరియల్ ఏర్పాటు స్థాపించి జీవిత ప్రయాణానికి ప్రారంభించామని ఒక మ్యాథమెటిక్స్ టీచర్ గా తన ప్రస్తావన మొదలైందని స్వయంకృషితో పిల్లల మనసు దోచుకుని అభివృద్ధి చెందినట్టు వెల్లడించారు.. తన 54 సంవత్సరాల కాలంలో 54 విద్యా సంస్థలు నెలకొల్పి 5 వేల మంది కీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తు న్నట్లు వెల్లడించారు.. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, గంగా శంకర్ తహేర్ బాయ్ కిషోర్ రాజిరెడ్డి సూర్య ప్రకాష్ ఎమ్మెస్ జోషి తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా భగవద్గీత జ్ఞాన మందిర్ 36వ వార్షికోత్సవ వేడుకలు

- వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన సీఐ వరగంటి రవి



**జమ్మికుంట, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్)** : జమ్మికుంట పట్టణంలోని భగవద్గీత జ్ఞాన మందిరంలో 36వ వార్షికోత్సవ మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. భగవద్గీత జ్ఞాన మందిరం 36వ వార్షికోత్సవం సందర్భంగా గోదాదేవి ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట సిఐ రవి హాజరు కాగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆలయంలో లక్ష పుష్పార్చనలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని వ్యాపారులు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని సుందరంగా అలంకరించిన మహిళ భక్తులు.

## బీజేపీ నాయకుల సంబురాలు



**మల్యాల ,ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** రెండున్నర దశాబ్దాల తర్వాత ఢిల్లీలో అధికార పీఠం చేపట్టేందుకు కావలసిన మెజారిటీ సీట్లను భారతీయ జనతా పార్టీ కైవాసం చేసుకోవడం పట్ల ఆ పార్టీ మల్యాల మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మల్యాల మండల కేంద్రంలో సంబరాలు జరిపారు. స్థానిక అంగడి బజార్ లో జరిగిన కార్యక్రమంలో బిజెపి మల్యాల మండల శాఖ అధ్యక్షులు గాజుల మల్లేశం మాట్లాడుతూ దేశంలో ఎన్నికలు ఎక్కడ జరిగిన మోడీ నాయకత్వంలో బిజెపి జెండా ఎగురుతుందని అన్నారు. మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్న సందర్భంగా ప్రజలంతా మోడీ వెంట ఉన్నారని ఢిల్లీ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, సంగని రవి, పిల్లి రాజశేఖర్, రాచర్ల రాములు, జవాజి రాజ్ కుమార్, పంబాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యబాబోయ్ భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ రైలు మళ్లీ రద్దు

- భాగ్యనగర్ రద్దు తో ప్రయాణికుల ఆందోళన



**జమ్మికుంట, ఫిబ్రవరి8 (నినాదం న్యూస్)** : సికింద్రాబాద్ నుండి కాగజ్ నగర్ స్టేషన్ల మధ్య ప్రతిరోజు నడిచే భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ రైలు రైల్వే అధికారులు మళ్లీ పది రోజులపాటు రద్దు చేశారు. ఈనెల 10వ తేదీ నుండి 20 వ తేదీ వరకు 11 రోజులపాటు ఈ రైలు ను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలు తెలిపారు. ప్రయాణికులకు ఉద్యోగులకు ఎంతో సౌకర్యంగా ఉండే ఈ రైలు తరచుగా రద్దు చేయడంతో ప్రయాణికుల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి. రైల్వే ట్రాక్ మరమ్మత్తుల పేరుతో గతంలో రోజుల తరబడి పలు రైళ్లను రద్దు చేసిన రైల్వే శాఖ మళ్ళీ మరొకసారి పది రోజులపాటు భాగ్యనగర్ రైలును రద్దు చేయడం ఇబ్బందికరంగా మారుతుందని ఉపాధ్యాయులు ఉద్యోగులు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగజ్నగర్ నుండి ఉదయం 4 గంటలకు బయలుదేరి సికింద్రాబాద్ సుమారు 10 గంటల ప్రాంతంలో చేరుకునే ఈ రైలులో ఎంతోమంది ఉద్యోగులు విద్యార్థులు పాల వ్యాపారులు ప్రయాణం చేస్తూ ఉంటారు. పది రోజులు రైలు ను రద్దు చేయడంతో వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నాను. ఏ చిన్న సమస్య వచ్చినా రోజుల తరబడి ఇలా రైళ్లని రద్దు చేయడం దారుణమని వారు తెలుపుతున్నారు. ఏది ఏమైనా నిత్యం రద్దీగా ఉండే జమ్మికుంట రైల్వే స్టేషన్ భాగ్యనగర్ ట్రైన్ రద్దు తో బోసిగా కన బడనుంది. ఇప్పటికైనా అధికారులు ప్రజల సమస్యను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా యేముల పుష్పలత

- రెండోసారి నియమించిన అధిష్టానానికి కృతజ్ఞతలు
- పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా
- హుజురాబాద్ పట్టణ మహిళా అధ్యక్షురాలు పుష్పలత



**జమ్మికుంట, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్)** : హుజురాబాద్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గా యేముల పుష్పలత రెండోసారి నియమితులయ్యారు. గతంలో హుజురాబాద్ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా పార్టీ కోసం విశిష్ట సేవలు అందించిన ఆమెకు అధిష్టానం మరోసారి అవకాశం కల్పించి రెండోసారి కూడా పట్టణ మహిళా అధ్యక్షురాలు గా నియమిస్తూ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న చేతుల మీదుగా శనివారం హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమెకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్త కు గుర్తింపు లభిస్తుందని నాకు రెండోసారి పట్టణ అధ్యక్షురాలిగా అవకాశాన్ని కల్పించిన నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దుద్దిల్ల శ్రీధర్ బాబు డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ల కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేస్తానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. నా విజయానికి సహకరిస్తున్న హుజురాబాద్ పట్టణ మహిళా సోదర సోదరీమణులకు పార్టీ కార్యకర్తలకు నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె తెలిపారు.

## బేడ బుడగ జంగాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- హైదరాబాదులో 1000 గజాల స్థలం మంజూరు చేసి భవనం నిర్మించాలి
- దాసరి ఒలియో కులాలను ఎస్సీ ఉప కులాల నుండి తొలగించాలి
- బేడ బుడగ జంగం, జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు





**జమ్మికుంట, ఫిబ్రవరి8 (నినాదం న్యూస్)** : గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ విషయంలో అలుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బేడ బుడగ జంగం, జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు తెలిపారు. శనివారం అయిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్లకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ కి, వారి బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. గత నాలుగో తారీఖు అసెంబ్లీ సమావేశం నిర్వహించి ఎస్సీ వర్గీకరణ మూడు విడతలుగా మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేశారన్నారు. మొదటి గ్రూపులో.ఎ . 15 కులాలను చేర్చి 1 శాతం రిజర్వేషన్ కేటాయించి నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ 15 కులాల్లో రెండు కులాలు ఆర్థికంగా, విద్య పరంగా, ఉద్యోగ పరంగా ముందు వరుసలో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మొదటి గ్రూపులో ఈ రెండు కులాలను తొలగించి అన్ని రంగాలలో వెనుకబడిన కులాలైన దాసరి, ఓలియా దాసరి కులాలను చేర్చి వర్గీకరణ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను అని వేణు పేర్కొన్నారు. అదేవిధంగా గత అసెంబ్లీ ఎలక్షన్ ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారనీ, అధికారంలోకి వచ్చిన తర్వాత 37 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి చైర్మన్లు కూడా నియమించారన్నారు. వెంటనే ఉపకులాల కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసి ఆర్థికంగా, విద్య పరంగా, ఉద్యోగపరంగా, ఉపాధిపరంగా, రాజకీయంగా అన్ని రంగాలలో వెనుకబడిపోయిన ఎ కేటగిరి లో ఉన్న 13 కులాల్లో మేజర్ కులమైన బేడ బుడగ జంగాలకు చైర్మన్ పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర నాలుగు మూలల నుండి వివిధ పనుల విషయంలో హైదరాబాద్ కు వచ్చి రైల్వే స్టేషన్లలో, బస్ స్టేషన్లలో, ప్లాట్ ఫాం పైన ఎన్నో రకాలుగా అవస్థలు పడుతున్న మా బేడ బుడగ జంగాలకు వెంటనే హైదరాబాదులో వెయ్యి గజాల స్థలం ఇచ్చి కమిటీ హాలు ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. అదేవిధంగా స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ మా బేడ బుడగ జంగాలు 80% పూరి గుడిసెలలో నివసిస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 20 శాతం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో (20 శాతం) మా బేడ బుడగ జంగాలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని సిరిపాటి వేణు డిమాండ్ చేశారు. పైన తెలిపిన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ, లేనిపక్షంలో తెలంగాణ జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని వేణు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పస్తం అంజనేయులు రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వానరాశి గిరి వెంకటి, రాష్ట్ర నాయకులు చింతల అంజి, కార్యవర్గ సభ్యులు పస్తం రమేష్, పురాణం రమేష్, ఊపిది రమేష్, కళ్లెం చిన్న గంగారం, కళ్లెం రాజారాం, కళ్లెం మహేందర్, మౌటం తిరుపతి, కళ్లెం శ్రీనివాస్, సిరిగిరి రాజయ్య, భూపతి రాజు, నూనె మల్లయ్య, ఉరా కుమార్, ఊర అనిల్ గంధం మధు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో ముడుపు కట్టిన ఎమ్మెల్సీ అభ్యర్థి రవీందర్ సింగ్



**మల్యాల, ఫిబ్రవరి8 (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం కొండగట్టులో శనివారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ స్వామి వారిని దర్శించుకొని తను విజయం సాధించాలని కోరుకుంటూ స్వామివారికి ముడుపు కట్టారు. కోరికలు తీర్చే కొండగట్టు అంజన్న కు ముడుపు కడితే విజయం తథ్యమనని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## కరీంనగర్ మహిళా ఉపాధ్యక్షురాలుగా లంక దాసరి లావణ్య



**కరీంనగర్, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్)** : కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా హుజురాబాద్ పట్టణానికి చెందిన లంక దాసరి లావణ్య ప్రవీణ్ ను నియమిస్తూ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి నియామకపు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు రానున్న రోజుల్లో మున్సిపల్ ఎన్నికల్లో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు కవంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు..

## అభివృద్ధే ధ్యేయంగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

- పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, ఫిబ్రవరి8 (నినాదం న్యూస్)** : కామారెడ్డి జిల్లా కేంద్రం మరియు బిక్కనూర్ మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించిన ట్రస్మా బలపరిచిన పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పట్టభద్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంతోమంది పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నుకోబడి పట్టబద్రులను పట్టించుకున్న పాపాన పోలేదని నిన్న మొన్న వచ్చి పట్టభద్రులకి ఇది చేస్తాం అది చేస్తామని మోసం చేస్తున్నారని 22 సంవత్సరాలుగా ప్రజాసేవలో ప్రజా సమస్య లో పట్టబదుల సమస్యలను పరిష్కరించుతో వారి శ్రేయస్సుకై కృషి చేస్తున్న వ్యక్తినని పట్టబద్రులు ఆలోచించి తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే పట్టబద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్టభద్రులకు అవసరమైన లైబ్రరీలను అభివృద్ధికి కృషి చేస్తానని ఈ రోజుల్లో పెడదారులు పడుతున్న యువతను ప్రోత్సహించడానికి రిసోర్స్ సెంటర్లో ఏర్పాటు చేసి వాటి ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు ట్రస్మా అనే సంఘాన్ని స్థాపించి 22 సంవత్సరాలుగా సేవలందిస్తున్నానని ఒక్కసారి అవకాశం ఇవ్వండి మార్పు చేసి చూపిస్తానని అన్నారు.

## పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో జమ్మికుంట

- అందరి సమిష్టి కృషితోనే ఇది సాధ్యం
- జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్



**జమ్మికుంట, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్)** : పన్నుల వసూళ్లలో రాష్ట్రంలోనే జమ్మికుంట మున్సిపాలిటీ మొదటి స్థానంలో నిలిచిందని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తి పన్ను లలో రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించినందుకు మాజీ మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మన్ పాలక వర్గానికి, మున్సిపాలిటీ ప్రజలకు , పత్రిక మిత్రులకు మున్సిపల్ కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుసలో నిలిచామని ఆయన అన్నారు. 12.5 జి డి పి సాధించామని, 15, 16 వ ఆర్థిక సంఘ%శీ% నిధులకు అర్హత సాధించామని తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని వచ్చే నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని కమిషనర్ తెలిపారు . మార్చి నెల చివరి వరకు వంద శాతం పన్నులు వసూలు చేయాలని సిబ్బందికి సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న మున్సిపల్ మాజి చైర్మన్, వైస్ చైర్మన్, పాలక వర్గానికి,

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు

**మల్యాల ,ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్)** : రెడ్డి కులాన్ని కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పై శనివారం మల్యాల మండలం రెడ్డి సంఘం సభ్యులు మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కులాన్ని అవమానపరిచే విధంగా తన స్వార్థ రాజకీయాల కోసం ఎమ్మెల్సీ వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేరెళ్ల భూమ రెడ్డి ,నరసింహారెడ్డి, అనిల్ రెడ్డి, సతీష్ రెడ్డి ,జీవన్ రెడ్డి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ కులగణన తప్పుల తడక

- రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే మున్నూరు కాపులను తప్పుడు లెక్కలు ప్రకటించారు
- తిరిగి సర్వే నిర్వహించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం
- కొండ దేవయ్య మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షులు.చల్ల హరిశంకర్, మున్నూరుకాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



**కరీంనగర్, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్)** : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కులగణన పూర్తిగా తప్పుల తడక అని మున్నూరు కాపు సంఘం కొండ దేవయ్య పెర్కొన్నారు. శనివారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కాపులున్నప్పటికి ఇప్పుడు కేవలం 13 లక్షల 60వేలు మాత్రమే ఉన్నట్లుగా చూపించడం సరికాదన్నారు. 2014లో చేసిన సర్వేలో 28లక్షల మున్నూరు కాపులున్నట్లు సర్వేలు వెల్లంచడగా ఇప్పుడు తప్పుడు లెక్కలు చూపిస్తు ప్రభుత్వం తన పబ్బం గడుపుకోవాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. చల్లా హరిశంకర్ మాట్లాడుతూ, సమగ్ర సర్వే సరిగ్గా నిర్వహించలేదని, బీసీ కుల గణన పూర్తిగా తప్పని ప్రస్తుత సర్వేలో 15లక్షల మందిని తగ్గించి చూపించారని ఆయన ఆరోపించారు. బీసీలు రాజకీయంగా ఎదుగుతున్నరనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల వివక్ష చూపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. సర్వే తిరిగి చేయాలని, లేని పక్షంలో ఇందిరా పార్కు వద్ద భారీ ఎత్తున ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, రాష్ట్ర మున్నూరు కాపు యూత్ ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు ఆవుల శ్రీనివాస్, మ్యాడం శివకాంత్, మహేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగుతున్నారా..?
# మీకు ఆ కష్టం వచ్చినట్టే..!

ప్రస్తుతం ఉన్న సమాజంలో ఆల్కహాల్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైంది. నేటి జీవనశైలిలో పురుషులు, మహిళలు ఇద్దరూ బహిరంగంగా మద్యం సేవిస్తున్నారు.తాగేవారికి తాగడానికి ఒక సాకు అవసరమని మీరు వినే ఉంటారు.అది ఇంట్లో పార్టీ అయినా, స్నేహితులతో విహారయాత్ర అయినా లేదా ఆ రోజు అలసట, ఒత్తిడిని వదిలించుకోవడానికి మద్యం సేవిస్తూ ఉంటారు.అయితే మద్యం తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ముఖ్యంగా చాలా మందికి సంతానోత్పత్తి సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రస్తుతం జనరేషన్‌లో 20 శాతానికి పైగానే సంతానోత్పత్తి సమస్యలతో బాధపడుతున్నారు.మద్యం తాగడం వల్ల పునరుత్పత్తి వ్యవస్థపై కొన్ని ప్రతికూల ప్రభావాలు ఉంటాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

మద్యం తాగడం వల్ల పురుషులలో:

మద్యం తాగడం వల్ల స్పెర్మ్ కౌంట్ తగ్గిపోవచ్చు, స్పెర్మ్ కదలిక తగ్గిపోవచ్చు మరియు స్పెర్మ్ ఆకారం మారిపోవచ్చు. దీనివల్ల గర్భధారణ కష్టం కావచ్చు. మద్యం తాగడం వల్ల టెస్టోస్టెరాన్ ఉత్పత్తి తగ్గిపోవచ్చు, ఇది పురుషులలో లైంగిక కోరికను మరియు పునరుత్పత్తి సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. మద్యం తాగడం వల్ల అంగస్తంభన సమస్యలు వచ్చే అవకాశం ఉంది, ఇది కూడా గర్భధారణను కష్టతరం చేస్తుంది.

మద్యం తాగడం వల్ల మహిళలలో:


మద్యం తాగడం వల్ల గర్భధారణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది, ఇది గర్భధారణను కష్టతరం చేస్తుంది.మద్యం తాగడం వల్ల హార్మోన్ల అసమతుల్యత వచ్చే అవకాశం ఉంది, ఇది పునరుత్పత్తి వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. గర్భధారణ సమయంలో మద్యం తాగడం వల్ల గర్భస్రావం అయ్యే ప్రమాదం పెరుగుతుంది.మీరు గర్భం ధరించడానికి ప్రయత్నిస్తుంటే, మద్యం తాగడం మానేయడం లేదా తగ్గించడం మంచిది.మీరు గర్భవతిగా ఉంటే, మద్యం తాగడం పూర్తిగా మానేయాలి.మద్యం తాగడం వల్ల పిల్లలు పుట్టడం కష్టమవుతుందా లేదా అనే దానిపై ఖచ్చితంగా చెప్పలేము, అయితే మద్యం తాగడం వల్ల పునరుత్పత్తి వ్యవస్థపై కొన్ని ప్రతికూల ప్రభావాలు ఉంటాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మీరు గర్భం ధరించడానికి ప్రయత్నిస్తుంటే, మద్యం తాగడం మానేయడం లేదా తగ్గించడం మంచిది.

# గర్భిణులు నారింజ పండ్లు తింటే
# ఏం జరుగుతుందో తెలుసా




నారింజ పండ్లు సిట్రస్ జాతికి చెందినవి, ఇవి రుచికి పుల్లగా మరియు తియ్యగా ఉంటాయి. వీటిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది మన ఆరోగ్యానికి చాలా మంచిది.నారింజలో విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. నారింజలోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి, దానిని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. నారింజలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.నారింజలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది.నారింజలో విటమిన్ ఎ , సి ఉంటాయి, ఇవి కంటి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి మరియు కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడతాయి.అయితే గర్భిణీలు నారింజ పండ్లు తినవచ్చా లేదా అనేది చాలామంది అనుమానం ఉంటుంది. గర్భిణీలు నారింజ పండ్లు తినడం వల్ల ప్రయోజనాలు, నష్టాలను ఓసారి పరిశీలిద్దాం. గర్భిణీలు నారింజ పండ్లు వల్ల వచ్చే ఆరోగ్య ప్రయోజనాలు నారింజలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది గర్భిణీ స్త్రీలకు మరియు వారి పిల్లలకు చాలా అవసరం. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడానికి, కణజాలం అభివృద్ధికి మరియు ఇనుమును గ్రహించడానికి సహాయపడుతుంది.నారింజలో ఫోలిక్ యాసిడ్ కూడా ఉంటుంది. ఇది పిల్లలలో నరాల ట్యూబ్ లోపాలను నివారించడానికి సహాయపడుతుంది. నారింజలో నీరు కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది గర్భిణీ స్త్రీలను హైడ్రేటెడ్ గా ఉంచడానికి సహాయపడుతుంది.గర్భిణీలు నారింజ పండ్లు తినడం వల్ల కొన్ని సందర్భాల్లో సమస్యలు ఎదురవుతాయి. నారింజలో విటమిన్ సి అధికంగా ఉంటుంది, ఇది పిండం అభివృద్ధికి చాలా అవసరం. అయితే, కొన్ని సందర్భాల్లో ఇది హానికరంగా కూడా మారవచ్చు. నారింజ పండ్లు తినడం వల్ల వచ్చే నష్టాలు గర్భిణీలలో హార్మోన్ల మార్పుల వల్ల జీర్ణ వ్యవస్థ మందగిస్తుంది. దీనివల్ల నారింజ వంటి పుల్లటి పండ్లు తింటే గుండెల్లో మంట వచ్చే అవకాశం ఉంది. నారింజలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది, ఇది ఎసిడిటీని పెంచుతుంది. గర్భిణీలలో ఇది మరింత తీవ్రమవుతుంది. నారింజలో సహజ చక్కెరలు ఉంటాయి. గర్భిణీ మధుమేహం ఉన్నవారికి ఇది హానికరంగా ఉండవచ్చు. కొంతమందికి నారింజ పండ్ల వల్ల అలెర్జీ వస్తుంది. దీనివల్ల చర్మంపై దద్దుర్లు, దురదలు వస్తాయి. నారింజలోని సిట్రిక్ యాసిడ్ పంటి ఎనామిల్‌ను దెబ్బతీస్తుంది. దీనివల్ల దంతాలు సున్నితంగా మారతాయి.

## కీళ్ల నొప్పులకు
# దివ్యౌషధం




జనపనారతో సంచులు కుడతారు. ఈ నారతో తాళ్లు , అల్లికలు అల్లుతారని తెలుసు . కానీ జనప విత్తనాలు తినొచ్చని మనలో చాలామందికి తెలీదు. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఆరోగ్యానికి నిపుణులు చెబుతున్నారు. జనప విత్తనాలు, శాస్త్రీయ నామం కార్కోరస్ ఒలిటోరియస్. పోషకాలతో నిండి ఉన్నాయి . వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల కలిగే లాభాలను చూద్దాం..

పోషకాలతో సమృద్ధి: జనప విత్తనాలలో ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు ఖనిజాలు (కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం), యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: జనప విత్తనాలలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

జీర్ణక్రియకు తోడ్పాటు: జనప విత్తనాలలో అధిక ఫైబర్ కంటెంట్ ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుందిగుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: జనప విత్తనాలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.ఎముకలను బలపరుస్తుంది: జనప విత్తనాలలో కాల్షియం, మెగ్నీషియం , ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఉంటాయి, ఇవి ఎముకలను బలపరుస్తాయి , బోలు ఎముకల వ్యాధిని నివారిస్తాయి. కీళ్లనొప్పుల నుంచి బయటపడొచ్చు. తరచూ వీటిని తీసుకోవడం వల్ల ఉపసమనం పొందవచ్చు.చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది: జనప విత్తనాలలో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి . వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి.బరువు తగ్గడానికి సహాయపడుతుంది: జనప విత్తనాలలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది . క్యాలరీలు తక్కువగా ఉంటాయి, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది: జనప విత్తనాలలో ఫైబర్ . మెగ్నీషియం ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి సహాయపడతాయి. డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.జనప విత్తనాలను మీ ఆహారంలో చేర్చుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిని సలాడ్లు, స్మూతీలు, పెరుగు లేదా ఓట్‌మీల్‌లో కలుపుకోవచ్చు. వాటిని వేయించి స్నాక్స్‌గా కూడా తినవచ్చు.జనప విత్తనాలు ఆరోగ్యానికి చాలా మంచివి, కానీ వాటిని మితంగా తీసుకోవడం ముఖ్యం. అధికంగా తీసుకోవడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయి. గర్భిణీ స్త్రీలు , పాలిచ్చే తల్లులు జనప విత్తనాలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

# డేంజర్ వ్యాధులను మట్టుపెట్టు పెట్టే సూపర్ ఫుడ్ !



క్వినోవా అనేది పోషకాలను సమృద్ధిగా కలిగి ఉన్న శక్తివంతమైన ధాన్యం. ఇది ప్రధానంగా దక్షిణ అమెరికా దేశాల్లో ఉత్పత్తి అవుతూ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య స్నేహితుల ఆహార జాబితాలో కీలకంగా మారింది. ఇది ప్రోటీన్లకు గొప్ప మూలంగా ఉండటమే కాకుండా, గ్లూటెన్-ఫ్రీ ఫుడ్ కావడం వల్ల చాలా మంది ఆరోగ్య పరంగా దీన్ని తమ డైట్‌లో భాగం చేసుకుంటున్నారు. దీన్ని ఆహారంగా చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. క్వినోవా యొక్క ప్రయోజనాలు: క్వినోవాలో మన శరీరానికి అవసరమైన తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇది శాకాహారులు మరియు శాఖాహారులకు ప్రోటీన్ యొక్క గొప్ప మూలం. దీనిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది . మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. క్వినోవాలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ వంటి అనేక ముఖ్యమైన విటమిన్లు , ఖనిజాలు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ధాన్యంలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి మన శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి . క్యాన్సర్, గుండె జబ్బుల వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. క్వినోవా గ్లూటెన్ రహితమైనది, కాబట్టి ఇది ఉదరకుహర వ్యాధి లేదా గ్లూటెన్ సెన్సిటివిటీ ఉన్న వారికి మంచి ఎంపిక. దీనిలో ఫైబర్, ప్రోటీన్ అధికంగా ఉండటం వల్ల ఇది మనకు ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన మనం తక్కువ ఆహారం తీసుకుంటాము మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. క్వినోవాలో మోనోఅన్‌శా చురేటెడ్ కొవ్వులు, ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. క్వినోవాలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది , దయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీనిని అన్నం లాగా వండుకోవచ్చు లేదా సలాడ్లు, సూప్‌లు, స్మూతీలలో కూడా ఉపయోగించవచ్చు. దీనిని పిండిగా కూడా ఉపయోగించి రొట్టెలు, ఇతర బేక్ చేసిన వస్తువులను తయారు చేయవచ్చు. ఇది పోషకమైన ఆరోగ్యకరమైన ఆహారం. దీనిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# మార్కెట్

## లోన్ తీసుకునే ముందు
## ఈ విషయాలు తెలుసుకోండి..

గతంతో పోలిస్తే ఇప్పుడు రుణాల లభ్యత పెరిగిందని చెప్పొచ్చు. ఇప్పుడు ఇంకా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్లను తగ్గించడం కూడా కలిసొచ్చే అంశం. బ్యాంకులు ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు కాస్త వేగంగానే లోన్లు మంజూరు చేస్తున్నాయి. అయితే.. రుణాలు తీసుకునే ముందు కొన్ని ముఖ్యమైన విషయాల గురించి తెలుసుకోవాల్సి ఉంటుంది.ఈ రోజుల్లో చాలా మంది తమ అవసరాల మేరకు పలు రకాల లోన్లు తీసుకుంటూ ఉంటారు. అయితే ఈ రుణాల్ని ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లించేందుకు ఎలాంటి ఆర్థిక వ్యూహాలు అవసరమవుతాయో మనం ఇక్కడ తెలుసుకుందాం. ముందుగా క్రెడిట్ స్కోరు గురించి తెలుసుకోవాలి. బ్యాంకులు,, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు లేదా ఆన్‌లైన్ రుణ సంస్థల నుంచి తీసుకున్న లోన్లు, క్రెడిట్ కార్డ్ బిల్స్ నేరుగా మీ క్రెడిట్ స్కోరుకు లింక్ అవుతాయి. ఈ లోన్లపై డిఫాల్ట్ అయితే అది మీ క్రెడిట్ స్కోరుపై నేరుగానే ప్రభావం చూపుతుందని చెప్పొచ్చు. అందుకే.. ముందుగా ఇలాంటి రుణ చెల్లింపులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. ఇంకా ఈఎంఐల విషయంలో ఎలాంటి ఆలస్యం చేయకూడదు. డిఫాల్ట్ అవ్వకూడదు.పలు చిన్న రుణాలు ఉండటం కంటే అంతే మొత్తంలో ఒక పెద్ద లోన్ కలిగి ఉండటం మంచిది. ఇది మీ రుణాన్ని సమర్థంగా నిర్వహించడంలో లేదా తిరిగి చెల్లించడంలో సహాయపడుతుంది. దీంతో మీ సమయం కూడా ఆదా అవుతుంది. కాబట్టి.. చిన్న చిన్న లోన్లను ఒక పెద్ద రుణంగా మార్చుకోవడం మేలు చేస్తుంది .క్రెడిట్ కార్డు బకాయిల్ని గడువులోగా చెల్లించకుండా.. బకాయిలో కనీసం 5 శాతం కూడా చెల్లించడానికి కూడా అనుమతి ఉంటుంది. దీనిని మినిమం డ్యూగా చెబుతుంటారు. అలా అని కనీస మొత్తం చెల్లించుకుంటూ పోతూ.. వివిధ ట్రాన్సాక్షన్స్ కోసం క్రెడిట్ కార్డు ప్రతి నెలా వినియోగిస్తూ పోతుంటే బకాయి, అలాగే వడ్డీ కూడా గణనీయంగా పెరుగుకుంటూ పోతుంటుంది. అందుకే.. పూర్తి కాని బకాయిని గడువు తేదీలోపే చెల్లించడం మంచిది. కొందరు ఏటీఎంలో క్యాష్ విత్‌డ్రా చేసేందుకు .. క్రెడిట్ కార్డుల్ని ఉపయోగిస్తుంటారు. అలా చేస్తే.. ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి రావొచ్చు. ఇంకా అదనపు రుసుములు కూడా ఉంటాయని చెప్పొచ్చు. అందుకే అధిక వడ్డీ చెల్లించే లోన్లకు దూరంగా ఉండాలి.మరోవైపు.. రుణాలు భారంగా ఉన్న సమయంలో .. ఈఎంఐలు చెల్లించేందుకు అదనపు ఆదాయం అవసరం. దీనికిగానూ పార్ట్ టైమ్ పని చేయడం లేదా ఏదైనా రంగంలో అనుభవం ఉంటే.. ఆర్ట్స్, ఫొటోగ్రఫీ, పిల్లలకు ట్యూషన్లు వంటి వాటి ద్వారా ఖాళీ సమయాల్లో కూడా సంపాదించే అవకాశం ఉంటుంది. ఈ ఆదాయాన్ని కూడా లోన్లు తిరిగి చెల్లించేందుకు ఉపయోగించుకోవచ్చు. ఒకవేళ మీరు తీసుకున్న లోన్లు మీకు భారమై.. దీని నుంచి బయటపడే విధానం తెలియకపోతే అప్పుడు ఆర్థిక సలహాదారులను సంప్రదించడం మంచిది.

## అంబానీ కంపెనీ అదుర్స్..
# వందల కోట్ల నష్టాల నుంచి లాభాల్లోకి




దిగ్గజ పారిశ్రామిక వేత్త అనిల్ అంబానీ ఇటీవల తరచుగా వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా తన వ్యాపార కార్యకలాపాలను తిరిగి పుంజుకునేలా చేసేందుకు తీవ్రంగా కష్టపడుతున్నారు. ఈ క్రమంలోనే ముందుగా అప్పుల్ని తీర్చేస్తూ కంపెనీల్ని లాభాల బాట పట్టిస్తున్నారు. తాజాగా ఆయన కంపెనీ రిలయన్స్ పవర్ ఫలితాల్ని ప్రకటించగా అదరగొట్టింది. దీంతో స్టాక్ దూసుకెళ్తోంది. ఒకప్పుడు దేశంలోని టాప్ ధనవంతుల్లో ముందు వరుసలో ఉండే దిగ్గజ వ్యాపారవేత్త అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ స్టాక్ దూసుకెళ్తోంది. గురువారం సెషన్లో ఇంట్రాడేలో ఏకంగా 10 శాతం పెరగడం విశేషం. సాధారణంగా 5 శాతం వరకు అప్పర్ సర్క్యూట్, లోయర్ సర్క్యూట్‌లో లాకయ్యే ఈ స్టాక్.. ఇవాళ 5 శాతం అప్పర్ సర్క్యూట్ మార్కును అధిగమించి దూసుకెళ్లడం గమనార్హం. కిందటి సెషన్‌లో ఈ స్టాక్ రూ. 39.92 వద్ద ముగియగా.. ఇవాళ ఆరంభంలోనే దాదాపు 4 శాతం లాభంతో రూ. 41.36 వద్ద ఓపెన్ అయింది. ఆ తర్వాత కూడా అడ్డూఅదుపు లేకుండా దూసుకెళ్లింది. ఈ క్రమంలోనే ఇంట్రాడేలో 10 శాతం పెరిగి రూ. 43.94 వద్ద సెషన్ గరిష్టాన్ని తాకింది. ప్రస్తుతం వార్త రాస్తున్న సమయంలో (ఉదయం 10.55 గంటలకు) స్టాక్ ధర 8 శాతం వరకు లాభంతో రూ. 43 లెవెల్స్‌లో కొనసాగుతోంది.ఒక్కసారిగా రిలయన్స్ పవర్ స్టాక్ ఇంతలా పుంజుకునేందుకు ప్రధాన కారణం.. కంపెనీ క్యూ3 ఫలితాలు ప్రకటించడమే. అవును తాజాగా ఈ ఆర్థిక సంవత్సరం అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికం ఫలితాల్ని వెల్లడించింది బుధవారం రోజు వెల్లడించింది రిలయన్స్ పవర్ కంపెనీ. ఊహించని రీతిలో లాభాలు, ఆదాయం నమోదు చేయడం విశేషం.అక్టోబర్- డిసెంబర్ సమయంలో కంపెనీ నికర లాభం ఏకీకృత ప్రాతిపదికన రూ. 41.95 కోట్లుగా నమోదైంది. ఈ కంపెనీ అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో నష్టాల్ని ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఏకంగా రూ. 1136.75 కోట్ల మేర నష్టాన్ని ప్రకటించింది. ఇప్పుడు ఊహించని రీతిలో భారీ నష్టాల నుంచి తేరుకొని లాభాల బాట పట్టడం విశేషం. ఈ క్రమంలోనే స్టాక్ దూసుకెళ్తోందని చెప్పొచ్చు. ఇన్వెస్టర్లు ఈ షేర్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.ఇక కార్యకలాపాల ఆదాయం మాత్రం 4.6 శాతం పడిపోయి రూ. 1852 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఇదే సమయంలో ఆదాయం రూ. 1943 కోట్లుగా ఉండేది. ఖర్చుల్ని కూడా సంస్థ తగ్గించుకుంది. సమీక్షా త్రైమాసికంలో ఖర్చులు 33 శాతం పడిపోయి రూ. 2109.56 కోట్లకు చేరాయి. మరోవైపు.. అప్పులన్నీ తీర్చేసి రుణ రహిత సంస్థగా మారినట్లు ఎక్స్ఛేంజి ఫైలింగ్‌లో వెల్లడించింది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో కూడా కంపెనీ మంచి లాభాల్నే ప్రకటించింది. రిలయన్స్ పవర్ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 17.18 వేల కోట్లుగా ఉంది. స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 53.64 కాగా.. కనిష్ట విలువ రూ. 19.40గా ఉంది. ఏదేమైనా మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

# 12 లక్షల మందికి ఇంకా అందని టాక్స్ రీఫండ్..

## కేంద్రం కీలక ప్రకటన.. కారణాలివే..!




ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు సమయం దగ్గర పడుతోంది. ఇక 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఏప్రిల్ 1 నుంచి ఐటీ రిటర్న్స్ దాఖలు చేయడం ప్రారంభమవుతోంది. అయితే ఎప్పుడైనా ఐటీఆర్ ఫైల్ చేసినప్పుడు సాధారణంగా చెల్లించాల్సిన దాని కంటే ఎక్కువ టాక్స్ చెల్లిస్తే ఐటీ శాఖ నుంచి రీఫండ్ వస్తుంది. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటికీ 12 లక్షల మందికి ఇంకా టాక్స్ రీఫండ్ రాలేదంట. కొద్ది రోజుల కిందట బడ్జెట్ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. రూ. 12 లక్షల వరకు టాక్స్ రిబేట్ పెంచగా.. వేతన జీవులకు రూ. 12.75 లక్షల వరకు టాక్స్ చెల్లించాల్సిన పని లేదు. ఇక ప్రతి ఆర్థిక సంవత్సరం పూర్తయ్యాక వెంటనే ఐటీ రిటర్న్స్ దాఖలు చేయాల్సి ఉంటుంది. అయితే సాధారణంగా టాక్స్ పేయర్లు చెల్లించాల్సిన దాని కంటే ఎక్కువ పన్ను చెల్లించిన సమయంలో.. ఐటీ శాఖ రీఫండ్స్ జారీ చేస్తుంది. అంటే ఇక్కడ మనం ఐటీఆర్ దాఖలు చేసిన తర్వాత.. నెల రోజుల్లోగా వెరిఫై చేసుకోవాలి. తర్వాత ఐటీ శాఖ మీ రిటర్న్స్ ప్రాసెస్ చేసిన తర్వాత పన్ను వివరాలు, చెల్లించాల్సిన బకాయిల వివరాలతో ఇంటిమేషన్ లెటర్ పంపిస్తుంది. ఇది జరిగిన 4-5 వారాల్లో రీఫండ్ టాక్స్ పేయర్ అకౌంట్లో పడాల్సి ఉంటుంది.ఇక 2023-24 ఆర్థిక సంవత్సరం, 2024-25 మదింపు సంవత్సరానికి సంబంధించి.. దాదాపు 3.68 కోట్ల మంది టాక్స్‌పేయర్లకు ఐటీ రీఫండ్స్ ఇష్యూ చేయగా.. ఇందులో 3.56 కోట్ల మందికి మాత్రమే అకౌంట్లో డబ్బులు పడ్డాయట. దాదాపు 12 లక్షల మంది ఐటీఆర్ దాఖలు చేసిన వారికి.. రీఫండ్ రాలేదని.. ఇష్యూ ఫెయిల్ అయినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ చెప్పారు. రాజ్యసభలో ఇటీవల ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇలా సమాధానం ఇచ్చారు.'2024-25 అసెస్‌మెంట్ ఇయర్‌కు సంబంధించి.. ఐటీఆర్ దాఖలు చేసిన సుమారు 3.98 కోట్ల మంది రీఫండ్స్ కోసం క్లెయిమ్ (2025, జనవరి 21 వరకు) చేసుకున్నారు. ఇందులో 3.94 కోట్ల ఐటీఆర్‌లను మాత్రమే టాక్స్‌పేయర్లు వెరిఫై చేసుకున్నారు. ఇక ఇందులో రీఫండ్స్ కోసం 3.68 కోట్ల ఐటీఆర్‌లను ఎంపిక చేశాం. ఇందులో 12 లక్షల మందికి రీఫండ్ రాలేదు.” అని పంకజ్ చౌదరీ రాజ్యసభలో వెల్లడించారు.

## తనిష్క్, జోయాలుక్కాస్, కల్యాణ్ జువెల్లర్స్..
# గ్రాము గోల్డ్ ధర ఎంతుందంటే?



దేశంలో గోల్డ్ రేట్లు రోజురోజుకూ పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో సురక్షిత పెట్టుబడిగా బంగారం మారుతున్నందున పెట్టుబడులు పెరిగి రేట్లు అంతకంతకూ రికార్డు గరిష్టాలకు చేరుతున్నాయి. అయితే గోల్డ్ రేట్లు అన్ని చోట్లా ఒకేలా ఉండవని చెప్పొచ్చు. ఇప్పుడు దేశంలోని ప్రముఖ జువెల్లరీల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.బంగారం ధరలు ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే అన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రియమైన వారికి గిఫ్ట్స్ ఇస్తుంటారు. ముఖ్యంగా ప్రేమికులు, నూతన జంటలు ఇలా తమ ప్రేమను వ్యక్తపరిచేందుకు బహుమతి రూపంలో ఏదైనా ఇస్తుంటారు. ఇందులో ఎక్కువగా గోల్డ్ రింగ్స్, గోల్డ్ చెయిన్స్, నెక్లెస్ ఇలాంటివి కూడా ఉంటాయి. ముఖ్యంగా భారత్‌లో మహిళలకు బంగారం అంటే ఎంతో ఇష్టం ఉంటుంది. బంగారు ఆభరణాలు ధరిస్తే వారి అందం మరింత పెరుగుతుందని చెప్పొచ్చు. అందుకే.. గోల్డ్ జువెల్లరీని ఎక్కువగా భర్తలు.. తమ భాగస్వాములకు గిఫ్ట్‌గా ఇస్తుంటారు. ఈ క్రమంలోనే వాలెంటైన్స్ డే దగ్గరపడుతున్న వేళ.. దేశంలోని ప్రముఖ జువెల్లరీలలో గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయనేది తెలుసుకుందాం.అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న వేళ.. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయని చెప్పొచ్చు. దీంతో సంక్షోభ పరిస్థితుల్లో సేఫ్ హెవెన్‌గా (సురక్షిత పెట్టుబడి) బంగారాన్ని భావిస్తుంటారు. దీంతో పెట్టుబడులు పెరిగి.. గోల్డ్ రేట్లు పెరుగుతూ పోతున్నాయి. ఇప్పుడు ఆల్ టైమ్ గరిష్ట స్థాయిల్లోనే ఉన్నాయి. ఈ ఏడాదిలోనే ఇప్పటివరకు గోల్డ్ ధరలు 10 శాతానికిపైగా పెరిగాయి.ఇంకా బంగారం ధరలు ప్రాంతాల్ని బట్టి మారుతుంటాయి. స్థానిక పన్ను రేట్లు సహా ఇతర అంశాలు ఇందుకు దోహదం చేస్తాయి. ప్రాంతాల్ని బట్టే కాకుండా ఇంకా షాపుల్ని బట్టి కూడా తేడాలు గమనించొచ్చు. ప్రస్తుతం దేశంలోని టాప్ జువెల్లరీల్లో గ్రాము గోల్డ్ రేటు ఎంత ఉందనేది చూద్దాం. కల్యాణ్ జువెల్లర్స్‌లో 22 క్యారెట్ల గోల్డ్ రేటు ఫిబ్రవరి 8న గ్రాముకు రూ. 7945 పలుకుతోంది. ఇక తనిష్క్ జువెల్లరీలో గ్రాము గోల్డ్ ధర రూ. 7990 గా ఉంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో గోల్డ్ రేటు గ్రాము రూ. 7945 వద్ద కొనసాగుతోంది. జోయాలుక్కాస్‌లో కూడా ఇదే రేట్లు ఉన్నాయి. అయితే ఇది వాస్తవ ధర కాదని గ్రహించాలి. గోల్డ్ జువెల్లరీ తీసుకుంటే.. అక్కడ మేకింగ్ ఛార్జీలు పడతాయి. ఇది గోల్డ్ ప్రైస్‌పై వర్తిస్తుంది. ఇది కూడా జువెల్లరీల్ని బట్టి మారుతుంది. సాధారణంగా 5 నుంచి 25 శాతం వరకు ఉంటాయి. తరుగు ఛార్జీలు కూడా వసూలు చేస్తాయి. ఇక జీఎస్టీ 3 శాతంగా ఉంటుంది. హాల్ మార్క్ ఛార్జీలు అదనంగా ఉంటాయి. అందుకే గోల్డ్ జువెల్లరీ కొనుగోలు చేసేటప్పుడు వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్లో కూడా బంగారం ధరలు ఇటీవల భారీగా పెరుగుతున్నాయి.

# బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం హిందూ సమాజానికి పెను ప్రమాదం

- మోసాల కాంగ్రెస్‌కు ఢిల్లీ ప్రజలు 'గాడిద గుడ్డు' ఇచ్చారు
- కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు




కరీంనగర్, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్) : బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం వెనుక పెద్ద కుట్ర ఉందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడంవల్ల భవిష్యత్తులో తెలంగాణలోని బీసీలో పోటీ చేసే స్థానాల్లో హిందూ సమాజం గెలిచే పరిస్థితి ఉండబోదని హెచ్చరించారు. గతంలో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శమన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 4 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంతో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీలు గెలవాల్సిన స్థానాల్లో ముస్లింలు గెలిచారన్నారు. "ఒకవైపు కుల గణన సర్వేలో బీసీల జనాభా శాతాన్ని తగ్గించి దెబ్బతీస్తున్నారు. ఇంత అన్యాయం జరుగుతుంటే బీసీ సంఘాలు ఎందుకు స్పందించడం లేదు? వాళ్ల నోళ్లు ఎందుకు మూతపడ్డాయి?"అని మండిపడ్డారు. మేధావులు, పట్టభద్రులు ఈ విషయంలో మౌనంగా ఉండటం సమాజానికే అరిష్టమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణ పాఠం చెప్పాలంటే బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. మోసకారి కాంగ్రెస్ కు ఢిల్లీ ప్రజలు గాడిద గుడ్డును బహుమతిగా ఇచ్చి తగిన బుద్ది చెప్పారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు సాయంత్రం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని రాంనగర్ చౌరస్తా నుండి గీతాభవన్ చౌరస్తా వరకు "పట్టభద్రుల సంకల్ప యాత్ర" నిర్వహించారు. ఈ యాత్రకు భారీ ఎత్తున యువకులు, ఉద్యోగులు, బీజేపీ కార్యకర్తలు తరలివచ్చారు.

ఈ యాత్రకు బండి సంజయ్ తోపాటు మెదక్, ఆదిలాబాద్ ఎంపీలు రఘునందన్ రావు, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమణారెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, ఉమ్మడి మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య, జిల్లా అధ్యక్షులు గంగడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ మేనిఫెస్టోను బండి సంజయ్ ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.. ఢిల్లీలో కాంగ్రెస్ కు ఏం మిగిలింది.. నిరుద్యోగ భృతి 4 వేల రూపాయలిస్తామన్నారు. 14 నెలలైంది. ఈ లెక్కన ప్రతి నిరుద్యోగికి 56 వేల రూపాయలు బాకీ పడింది. ఒక్కరికైనా నయాపైసా ఇచ్చారా? ఏమిచ్చారు గాడిద గుడ్డు? 317 జీవోకు వ్యతిరేకంగా టీచర్ల పక్షాన నిలబడి కలబడిందెవరు? పోలీసుల లాఠీదెబ్బలు తిని జైలు పాలైంది మేము. మీ కోసం రక్తం చిందించింది మేం. ఆరోజు సీఎం, మంత్రులుసహా ఎవరూ మీకు అండగా లేరు.అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అంజిరెడ్డిని, టీచర్స్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్క కొమరయ్యను భారీ మెజారిటీతో గెలిపించి నీతి, నిజాయితీకి పట్టం కట్టాలని

# కేంద్ర బడ్జెట్ రాష్ట్రాల వారీగా కేటాయింపులు ఉండవు

- యాభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ నాయకులకు ఈ మాత్రం తెలవదా.?
- పార్లమెంటులో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ప్రసంగం
- అభినదించిన స్పీకర్



మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి8,(నినాదం న్యూస్) : సభలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు. ఎనిమిది నెలల నుంచి నేను పార్లమెంట్ సమావేశాలను గమనిస్తున్నాను. మాజీ ఆర్థిక మంత్రి కాంగ్రెస్ సభ్యుల మాటలు విన్న తర్వాత నాకు ఒక విషయం గుర్తుకు వస్తుంది.. ఈ దేశంలో 50 సంవత్సరాల కంటే ఎక్కువ పరిపాలన చేసింది కాంగ్రెస్ పార్టీ పదేపదే రాజ్యాంగాన్ని పట్టుకొని వస్తున్నారు.. దాని గురించి మాట్లాడుతున్నారు.. వారికి నేను ఒకటి గుర్తు చేయాలి అనుకుంటున్నాను.. ఈ రాజ్యాంగంలో అంబేద్కర్ ఒక ప్రధాన విషయం చెప్పారు. కానీ మోడీ జీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రాలలో అభివృద్ధి జరగాలని 42 శాతానికి పెంచి విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇష్టమొచ్చినట్లుగా కేటాయింపులు చేసుకోవడానికి వీలులేదు. చర్లపల్లి, సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి వెళ్లి చూడండి రెండు వేల కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయి. 450 కోట్ల రూపాయలతో రైల్వే స్టేషన్లో సిద్ధం చేస్తే 50 కోట్ల రూపాయలు ఇచ్చి మౌలిక వసతులు తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవు. అందుకే రైల్వే మంత్రి సోమన్నను అడిగాము 100 కోట్ల రూపాయలు కేటాయించి మౌలిక వసతులు కల్పించండి లేదంటే 450 కోట్ల రూపాయలు వృధా అవుతాయని కొడితే మంజూరు చేశారు. తెలంగాణలో రైల్వే లైన్లను సింగిల్ లైన్లను, డబుల్ లైన్లు.. ఢిల్లీకి 4వే లైన్లను తయారు చేస్తున్నారు. వేల కోట్ల రూపాయలు రైళ్ల కోసం ఖర్చు పెడుతున్నారు. స్మార్ట్ సిటీలు, అమృత్ నగర్ల పేరుతో వేలకోట్ల రూపాయలు అర్బన్ ఏరియాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులు మాత్రమే. వ్యవసాయం గురించి సర్వీస్ సెక్టర్లో, ఇన్కమ్ టాక్స్ ద్వారా పన్నులు ఎక్కువ వస్తాయని తెలుసు వ్యవసాయం మీద వచ్చే ఆదాయం ఎక్కువ రాకపోవచ్చు కానీ 50% ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. అందుకే మొదటిసారి రైతులకు మోడీ సర్కార్ పదకొండు కోట్ల రైతులకు పదివేల రూపాయల చొప్పున ఇస్తున్నారు. కోటి రూపాయలలో 50 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. ఈ స్కీం ద్వారా 200 మందికి తెలంగాణలో నిధులు వచ్చినా ఇప్పటివరకు కమిటీ మీటింగ్ పెట్టలేదు, లబ్ధిదారులను ఎంపిక చేయలేదు. నిరుద్యోగుల గురించి. మన విద్యార్థులు అమెరికాకు వెళ్లి పెట్రోల్ బంకులలో, సూపర్ మార్కెట్లో పని చేసి చదువుకుంటున్నారు. మంచి విషయాలు ఈటల రాజేందర్ మాట్లాడుతున్నారు ఆయనకు చెప్పట్లతో అభినందనలు తెలియజేయండి అని స్పీకర్ తెలపడంతో బల్లలు చరిచి మద్దతు తెలిపిన సభ్యులు.. జాతీయ రహదారులు నిర్మాణం జరుగుతున్నాయి.. ఒక్కో దగ్గర ఎకరానికి కోటి రూపాయల మార్కెట్ వేల్యూ ఉండగా రిజిస్ట్రేషన్ వేల్యూ మాత్రం రెండు లక్షల రూపాయలే ఉంటోంది. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల కోసం తీసుకుంటున్న భూములకు మార్కెట్ రేటును అంచనా వేసి దానికి అనుగుణంగా నష్టపరిహారం అందిస్తే రైతులు సంతోషంగా ఉంటారని తెలియజేస్తున్నాను.

## నినాదం క్లిక్..
# సూచిక బోర్డులేవి..?



కాళేశ్వర క్షేత్రంలో అత్యద్భుతంగా నిర్వహిస్తున్న మహా కుంభాభిషేకానికి వస్తున్న భక్తులకు కనీసం కాళేశ్వరం వెళ్లే రహదారులపై సూచిక బోర్డులు కరువయ్యాయి. మెయిన్ రోడ్డుకు ఇరువైపుల సూచిక బోర్డులు లేకపోవడం పట్ల భక్తులు దేవస్థానానికి చేరుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు పలు గ్రామాల ప్రజలను అడిగి తెలుసుకుంటూ గమ్యం చేరుకుంటున్నారు.

- చిటికేసి శ్రీనివాస్ మహాదేవపూర్ (నినాదం న్యూస్)

# విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు 'స్ఫూర్తి'

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు స్ఫూర్తి కార్యక్రమం



నర్సంపేట ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్) : విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు స్ఫూర్తి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుడి ఆర్డిఓ కౌసల్యాదేవి అన్నారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డిలు మాట్లాడుతూ కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు జిల్లాలో మొట్టమొదటిసారిగా వినూత్న రీతిలో స్ఫూర్తి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఖానాపురం మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలు శనివారం స్ఫూర్తి కార్యక్రమాలను నిర్వహించి పిల్లలకు ఎదురయ్యే సమస్యలు పోటీ తత్వం, అడ్డంకులు, సవాళ్లు, అనుకోని పరిస్థితులు, ఒత్తిడీలు, ఎత్తుగడలు, తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకో వడానికి యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ, ప్రపంచ ఆరోగ్య సంస్థ బాల బాలికల జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొనుటకు రూపొందించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ స్ఫూర్తి కార్యక్రమంలో విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులకు అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు జిల్లా అధికారుల సమన్వయంతో విద్యార్థులకు ఉద్యోగాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై వివరించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించడం జరిగింది. డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారులుగా నియమించిన 14 మంది వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయా పాఠశాలల వసతి గృహాల ప్రిన్సిపాల్ లు, కేజీబీవీ ఖానాపురం స్పెషల్ ఆఫీసర్ పి. మేనక , ఉపాధ్యాయ బృందం, మల్లారెడ్డి రిటైర్డ్ హెడ్మాస్టర్లు, ఎపీయం సుధాకర్ , సీసీ నర్సయ్య, ఈసీఈజీ టీఏ సుధాకర్ , వీఓఏ ,ఎఫ్ ఏలు ,రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ్‌దేవరకొండ, రష్మిక బ్రేకప్



గత కొన్నేళ్లుగా హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మికల మధ్య ఎఫైర్ నడుస్తుందనే రూమార్స్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు తమ మధ్య ఎలాంటి బంధం లేదని విజయ్ దేవరకొండ , రష్మిక క్లారిటీ ఇస్తునే ఉన్నారు. అయినప్పటికీ వీరిపై ఇలాంటి వార్తలు వస్తునే ఉన్నాయి. ఆ మధ్య విజయ్ దేవరకొండ , రష్మిక ఇద్దరూ వేర్వేరుగా ఒకే ఇంట్లో ఉంటున్న ఫొటోలను తమ సోషల్ మీడియాల్లో పోస్టు చేశారు. విజయ్ దేవరకొండ ఒక ఫోటో దిగిన బ్యాక్‌గ్రౌండ్‌లోనే .. రష్మిక కూడా ఫొటో దిగింది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న పిట్టగోడ రెండూ సేమ్ టు సేమ్. దీంతో వీరిద్దరు ఒకే ఇంట్లో ఉంటున్నట్టు నిర్ధారించుకున్నారు. రష్మిక తన అసిస్టెంట్ వివాహం కోసం హైదరాబాద్‌కు రావడం జరిగింది. అసిస్టెంట్ పెళ్లికి హాజరైన తర రష్మిక,విజయ్ దేవరకొండ ఇంటికి వెళ్లినట్టు తెలుస్తోంది. ఆ సమయంలో రష్మిక తీసుకున్న ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో అందరు ఒక్కసారి షాక్‌కు గురైయ్యారు.విజయ్ ఇంట్లోనే రష్మిక ఉందని నెటిజన్లు కన్ఫర్మ్ చేసేశారు. రష్మిక, విజయ్ ఓ రెస్టారెంట్‌లో బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ కనిపించారు. దీంతో మరోసారి వీరిద్దరి రిలేషన్‌షిప్ గురించి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే రష్మిక, విజయ్ దేవరకొండల మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయనే చర్చ ఇండస్ట్రీలో సాగుతోంది. దీనికి కారణం కూడా లేకపోలేదు. రష్మిక ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ చేసింది. ఆ పోస్ట్‌లో నేను దయను దానితో వచ్చే ప్రతిదాన్ని ఎంచుకుంటాను. మనమందరం ఒకరికొకరు తోడుగా ఉందాం అంటూ చెప్పుకొచ్చింది. రష్మిక కాలుకు ఇటీవల గాయం అయింది. ఇటువంటి సమయంలో విజయ్ దేవరకొండ ఆమె పక్కన లేకపోవడంతోనే రష్మిక ఇలాంటి పోస్ట్ చేసిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

# అంతా వరకు తెచ్చుకోకుండా ఉండాల్సింది.. నాగచైతన్య



చైతన్య, సమంత పెళ్లైనా కొన్నాళ్లకే వీరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తడంతో ఈ జంట విడాకులు తీసుకున్నారు. వీరి మధ్య విభేదాలు రావడంతో విడాకులు తీసుకుని ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు.అయితే విడాకుల విషయంలో అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు నాగచైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా యుద్ధం చేశారు.విడాకులపై నాగచైతన్య ఎప్పుడు మాట్లాడింది లేదు. కాని సమంత మాత్రం తన సినిమాల విడుదల సమయంలో పరోక్షంగా విడాకులపై స్పందిస్తూ వస్తున్నారు. అయితే వారిద్దరు తిరిగి కలిస్తే చాలా బాగుంటుందని అభిమానులు కోరుకున్నారు. సమంతతో విడాకులు తర్వాత నాగ చైతన్య శోభితతో రిలేషన్‌లో ఉన్నాడు. నాగ చైతన్య శోభితతో ఉన్న బంధాన్ని పెళ్లిగా మార్చుకున్నాడు.ఈక్రమంలోనే సైలెంట్‌తో శోభితను రెండో వివాహం చేసుకున్నాడు.సమంత ప్రస్తుతం ఒంటరికి ఉంటున్నారు.నాగ చైతన్య ప్రస్తుతం తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ లభించింది. క్లైమాక్స్‌లో నాగ చైతన్య అద్భుతంగా నటించారని ప్రేక్షకులు చెబుతున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సమంతతో విడాకులు గురించి నాగ చైతన్య స్పందించారు. బ్రేకప్ బాధ ఎలా ఉంటుందో తనకు తెలుసునని, నేను కూడా అనుభవించానని నాగ చైతన్య చెప్పుకొచ్చాడు. నేను కూడా పెద్ద ఫ్యామిలీ నుంచి వచ్చాను.నేను సమంత ఒక్క రాత్రిలో ఈ నిర్ణయం తీసుకోలేదని, విడిపోదామనే పెద్ద నిర్ణయం తీసుకున్నప్పుడు ఎన్నిసార్లు ఆలోచించామని, మా నిర్ణయం సరైంది అనుకున్న తర్వాతే మేము ఇద్దరం ఇష్టపడే విడిపోయమని నాగ చైతన్య తెలిపారు. విడాకుల తర్వాత ఎవరి పనుల్లో వారు బిజీగా ఉన్నాము. అయ్యాము..ఎవరి జీవితాలు వాళ్లు చూసుకుంటున్నామని చైతన్య పేర్కొన్నారు. అసలు ఇలాంటి నిర్ణయం తీసుకునే పరిస్థితి వరకు తెచ్చుకోకూడదు.. కానీ అలా చేయాల్సి వచ్చింది.. ఏం జరిగినా ప్రతి దానికి ఓ కారణం ఉంటుందని నాగ చైతన్య సమంతతో జరిగిన డివోర్స్ గురించి చెప్పుకొచ్చారు.

# ర్యాంప్ వాక్‌తో అదరగొట్టిన రోజా కుమార్తె



చిత్ర పరిశ్రమలోకి సీనియర్ నటీనటుల వారసులు ఎంట్రీ ఇవ్వడం సర్వ సాధారణమే. అయితే వారిలో చాలా తక్కువమంది మాత్రమే వేరే రంగాల్లో కూడా అడుగుపెడతారు. ఆ విధంగా అక్కడ కూడా తమ టాలెంట్ నిరూపించుకోవాలని చూస్తుంటారు. ఎక్కువగా హీరోల కుమారులు, కుమార్తెలే ఎక్కువగా లైమ్ లైట్ లోకి వస్తుంటారు. ఇటీవల కాలంలో సీనియర్ హీరోయిన్ల కుమార్తెలు సైతం బాగానే పాపులర్ అవుతున్నారు. సీనియర్ నటి, మాజీ మంత్రి రోజా కుమార్తె.. అన్షు కూడా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. అయితే తాజాగా ఈ అమ్మడు మొదటిసారి ర్యాంప్ వాక్ చేస్తున్న ఫోటోలు కుర్రకారు గుండెల్ని కొల్లగొడుతున్నాయి. ఇప్పటికే రచయితగా తన ప్రతిభను చాటుకున్న ఆమె ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ తళుక్కుమంది. నైజీరియాలో జరిగిన ప్రతిష్ఠాత్మక 'గ్లోబల్ ఎంట్రపెన్యూర్షిప్ ఫెస్టివల్'లో సందడి చేసింది. ఫ్యాషనబుల్ దుస్తులు ధరించి ర్యాంప్ వాక్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్స్ వేదికగా పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. టాలీవుడ్ కు మరో హీరోయిన్ దొరికేసినట్టే అంటూ యూత్ అంతా క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# తండేల్ రికార్డుల మోత



అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది 'తండేల్' కథ.ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. దీంతో సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. చివర 20 నిమిషాలు సినిమా మరో లేవల్లో ఉందని ప్రేక్షకులు అంటున్నారు. చందు మొండేటి సినిమాను తన దర్వకత్వంతో కట్టిపడేశాడు.ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు అని ప్రశంసలు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుంది. మరోవైపు కలెక్షన్లలో కూడా 'తండేల్' సత్తా చాటింది. 'తండేల్' సినిమాకు తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 21.27 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో సినిమా విడుదలైనప్పటికీ తెలుగులోనే అత్యధికంగా వసూళు సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా 'తండేల్' రికార్డ్ క్రియేట్ చేసింది.అంతేకాకుండా ఫిబ్రవరిలో విడుదలైన తెలుగు సినిమాల్లో ఇంత భారీ ఓపెనింగ్ మరే ఏ సినిమా సాధించలేదు.దీంతో అరుదైన ఘనత సాధించిన సినిమాగా తండేల్ నిలిచింది. సినిమా పాజిటివ్ రివ్యూస్ రావడంతో వీకెండ్‌లో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# టైటిక్ కోసం రాజమౌళి కసరత్తు



మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న 'ఎస్-ఎస్ఎంబీ29' చిత్రం షూటింగ్ సైలెంట్‌గా మొదలైంది. ఇప్పటికే మహేష్ బాబు, ప్రియాంకా చోప్రాలపై ఓ కీలకమైన సన్నివేశాన్ని 5 రోజులపాటు అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్ లో తీర్చిదిద్దారు. తదుపరి షెడ్యూల్ కూడా త్వరలోనే మొదలు కానుంది. ఈ సినిమాలోని ఓ కీలకమైన పాత్రలో నానా పటేకర్ కనిపించబోతున్నారని టాక్. ఆయనపై కూడా లుక్ టెస్ట్ నిర్వహించారని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో మహేష్ తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యం ఉండట. ఆ పాత్ర కోసం ఎవరిని ఎంచుకొంటారా? అనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. నానా పటేకర్‌ని తీసుకొంది మహేష్ తండ్రి పాత్ర కోసమా? కాదా? అనేది తెలియాల్సి ఉంది. మరో పక్క ఈ సినిమా టైటిల్ కోసం రాజమౌళి అన్వేషణ మొదలైంది. 'మహారాజ్' , 'గరుడ' అనే టైటిల్స్ ఈ సినిమా కోసం పరిశీలించారని టాక్ నడిచింది. ఇవి రెండూ ఇప్పుడు ఓల్డ్ టైటిళ్లు అయిపోయాయి. కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా 'జనరేషన్' అనే అర్థం వచ్చేలా ఓ పాన్ వరల్డ్ టైటిల్ కోసం అన్వేషిస్తున్నారని తెలుస్తోంది. ఈ కథకు తరతరాల లింక్ ఉంది. అందుకే అలాంటి టైటిల్ యాప్ట్ అని భావిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఏ విషయాన్నీ రాజమౌళి బయటకు రానివ్వడం లేదు. ప్రియాంక చోప్రాని ఎంచుకున్న సంగతి కూడా అధికారికంగా ప్రకటించలేదు. మీడియాలో ఎన్ని కథనాలు వచ్చిన రాజమౌళి అండ్ కో నుంచి ఎలాంటి స్పందన లేదు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741